www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల రూ.5.00
Published from: Karimnagar, Rangareddy, Hyderabad Circulated to: Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
కరీంనగర్ | సంపుటి 01 | సంచిక: 286 | శుక్రవారం | 12 జూన్, 2026

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 9014966169

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

మూసీ, ఆర్‌ఆర్‌ఆర్, మెట్రో-2 ప్రాజెక్టులకు సహకరించండి

- ప్రధాన నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయండి
- నీతి ఆయోగ్ సమావేశంలో కేంద్రాన్ని కోరిన సీఎం రేవంత్‌రెడ్డి



**న్యూఢిల్లీ:** దేశాభివృద్ధికి విద్య, వైద్య రంగాలే బలమైన పునాదులని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'వికసిత్ భారత్-2047' లక్ష్యం సాకారం కావాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. తెలంగాణలో నిర్వహించిన కుల సర్వేలో భూమి, ఆర్థికస్థితి కంటే విద్యలో వెనుకబాటుతనమే సామాజిక అసమానతలకు ప్రధాన కారణమని తేలిందని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ అభివృద్ధి నమూనా, విద్యా సంస్కరణలు, భవిష్యత్ లక్ష్యాలను వివరించారు. ఈ సందర్భంగా దేశంలోని ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులు తెలంగాణలో నిర్మిస్తున్న 'యంగ్ ఇండియా స్కూల్స్'ను సందర్శించాలని ఆహ్వానించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందించేందుకు 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయ నిర్వహణలో పరిశ్రమల ప్రముఖులు ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వాములుగా ఉన్నారని చెప్పారు. అలాగే టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక నైపుణ్య శిక్షణ కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు.

### మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం

'తెలంగాణ రైజింగ్' విజన్ కింద 2034 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యమని తరువాయి 2లో



## ఫిఫా ఫిదా!

అట్టహాసంగా ప్రారంభమైన ఫుట్‌బాల్ ప్రపంచకప్

- చరిత్రలో తొలిసారిగా బరిలో 48 జట్లు.. 104 మ్యాచ్‌లు
- షకీరా, జే బాల్విన్ ప్రదర్శనలతో ఆకట్టుకున్న ఆరంభ వేడుకలు



ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ఫుట్‌బాల్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫిఫా పురుషుల ప్రపంచకప్-2026 సంబరాలు గురువారం రాత్రి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. అమెరికా, కెనడా, మెక్సికో దేశాలు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ మెగా టోర్నీ చరిత్రలోనే అతిపెద్ద ప్రపంచకప్‌గా నిలవనుంది. తొలిసారిగా 48 జట్లు బరిలోకి దిగుతుండగా, మొత్తం 104 మ్యాచ్‌లతో ఫుట్‌బాల్ జోష్‌ను అభిమానులకు పంచనుంది. ప్రపంచకప్ ప్రారంభ మ్యాచ్‌కు మెక్సికోలోని ప్రతిష్టాత్మక ఎస్టాడియో అజ్టెకా స్టేడియం వేదిక కానుంది. గ్రూప్-ఏలో ఆతిథ్య జట్టు మెక్సికో తన తొలి మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో తలపడనుంది. ప్రపంచ ఫుట్‌బాల్ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికే ఈ టోర్నీ కోసం ఇప్పటికే అభిమానుల్లో భారీ ఉత్సాహం నెలకొంది. అంతర్జాతీయ పాప్ స్టార్ షకీరా తన సంగీత, నృత్య ప్రదర్శనతో అభిమానులను అలరించగా, ప్రముఖ గాయకులు జే బాల్విన్, అలెజాండ్రో ఫెర్నాండెజ్ ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

– మెక్సికో సిటీ



## 4వేల ఈవీఎంలు దగ్ధం

- కోల్‌కతాలోని ప్రభుత్వ భవనంలో భారీ అగ్నిప్రమాదం
- ఘటన వెనుక కుట్ర కోణంపై విచారణ
- ఫోరెన్సిక్ నివేదిక కోసం ఎదురుచూస్తున్న అధికారులు

06



## ప్రభుత్వానికి సిగ్గుండాలే..

తరుగు పేరుతో రైతుల నుంచి రూ.1,200 కోట్లు వసూలు

- రైతు భరోసా, రుణమాఫీ అమలులో విఫలం
- ఉచిత విద్యుత్ ఎత్తివేతకు కుట్ర
- టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత
- రైతు సమస్యలపై నల్లగొండ రౌండ్‌టేబుల్ సమావేశం

**ప్రజానావ, నల్లగొండ:** ధాన్యం కొనుగోళ్లలో తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి సుమారు రూ.1,200 కోట్లు వసూలు చేసిన ప్రభుత్వం సిగ్గుపడాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విమర్శించారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. గురువారం నల్లగొండలో రైతు సమస్యలపై తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో తరువాయి 2లో

కవిత టీఆర్ఎస్ పార్టీకి చిక్కులు | 02

## ఇరాన్‌పై దాడుల నిర్ణయం వెనక్కి!



- అమెరికా అధ్యక్షుడి కీలక ప్రకటన
- శాంతి చర్చల్లో పురోగతి
- వైమానిక దాడులు నిలిపివేసిన అమెరికా
- ఒప్పందానికి పలు దేశాల ఆమోదం
- దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందన్న ట్రంప్

06

## ముదురుతున్న విభేదాలు

- రాజీనామాలతో తగ్గుతున్న టీఎంసీ ఎంపీల బలం
- మాతో ఉంటారా.. అభిషేక్‌తో ఉంటారా: మమతకు కల్యాణ్ బెనర్జీ సవాల్
- దీదీ వెంటే ఉంటానన్న శత్రుఘ్న సిన్హా

06



## అద్దె భవనాలకు స్వస్తి

### ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు


- మొదటి దశలో 125 తహసీల్దార్, 11 ఆర్డీవో కార్యాలయాల నిర్మాణం
- హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు చేపడతాం
- ఆధునిక సౌకర్యాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ప్రజానావ, హైదరాబాద్:**

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించేందుకు ఆర్డీవో, తహసీల్దార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ భవనాల నిర్మాణాన్ని హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు వెల్లడించారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి ఈ విషయాన్ని వెల్లడించారు. సమావేశంలో రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ శాఖ కార్యదర్శి వీపీ గౌతమ్‌తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న కార్యాలయాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలను అధికారులు సమీక్షించారు. ప్రజలకు సేవలందించే ప్రభుత్వ కార్యాలయాలు గౌరవప్రదమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో ఉండాలనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. మొదటి దశలో అద్దె భవనాలు లేదా శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో కూడిన శాశ్వత భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టేందుకు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణాలకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.

### రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనా..

రాష్ట్రవ్యాప్తంగా ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండేలా భవనాలను రూపకల్పన చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రితో చర్చించిన అనంతరం తుది డిజైన్లకు ఆమోదం లభిస్తుందని చెప్పారు. తక్కువ వ్యయంతో అధిక నాణ్యత, మెరుగైన సేవలే తరువాయి 2లో



## చమురు నౌకలో క్షిపణి వార్‌హెడ్

- యూఏఈ నుంచి వస్తున్న ట్యాంకర్‌లో పేలని పేలుడు పదార్థం గుర్తింపు
- కేరళ తీరంలో సురక్షితంగా తొలగించిన భారత నౌకాదళం
- పెను ప్రమాదాన్ని తప్పించిన ఎక్స్‌ప్లోజివ్ డిస్పోజల్ బృందం

**కొచ్చి:** యూఏఈ నుంచి భారత్‌కు వస్తున్న ఓ చమురు ట్యాంకర్‌లో క్షిపణి వార్‌హెడ్ గుర్తించడం కలకలం రేపింది. నౌకలో ఇరుక్కుపోయిన పేలని పేలుడు పదార్థాన్ని భారత నౌకాదళం అత్యంత సాహసోపేతంగా, సురక్షితంగా వెలికితీసి పెను ప్రమాదాన్ని తప్పించింది. రక్షణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, మార్షల్ ఐలాండ్స్ జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంటీ ఒలింపిక్ లైఫ్' చమురు ట్యాంకర్ గత నెలలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ నుంచి కొచ్చికి బయల్దేరింది. ఈ నౌకలో తరువాయి 2లో

# ఏపీ మద్యం కేసులో ఈడీ దూకుడు

- రాజ్‌కసిరెడ్డి, కారుమూరిల అరెస్ట్
- పలుచోట్ల ఇడి ముమ్మర సోదాలు

**ప్రజానావ, హైదరాబాద్ :** ఏపీ మద్యం కుంభకోణం సులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) దూకుడు పెంచింది. ఏపీ మద్యం స్కామ్‌లో కీలక సూత్రధారి రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. ఈ సులో మరో నిందితుడు మాజీ మంత్రి, వైసీపీ నేత కారుమూరి నాగేశ్వరరావును ఈడీ అరెస్ట్ చేసింది. హైదరాబాద్ ఫిలింనగర్‌లోని నివాసంలో కారుమూరిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌లో విచారణను వేగంతం చేసిన ఈడీ.. గురువారం ఉదయం హైదరాబాద్ నగరవ్యాప్తంగా పదిచోట్ల ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఇందులో భాగంగా ఈ సులో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డిని అరెస్ట్ చేసి ఈడీ కార్యాలయానికి తరలించారు. అనంతరం మరో నిందితుడిగా ఉన్న కారుమూరిని అదుపులోకి తీసుకున్నారు. లిక్కర్ స్కామ్‌కు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో మరోసారి ఈడీ అధికారులు సోదాలు చేపట్టారు. ఈ సులో కీలక సూత్రధారి రాజ్ కెసిరెడ్డి ఇళ్లతోపాటు మరో ఆరుగురి నిందితుల ఇళ్లలో గురువారం ఉదయం నుంచి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, ఆయన బంధువు నరసింహారెడ్డి ఇల్లు, కార్యాలయాల్లోనూ దాడులు కొనసాగుతున్నాయి. ఏపీ మద్యం కుంభకోణంలో రూ.వేల కోట్లు చేతులు మారాయన్న ఆరోపణలు ఉన్నాయి. హవాలా, మనీలాండరింగ్ ద్వారా నిధులు తరలించినట్లు ఈడీ గుర్తించింది. ఈ క్రమంలో నానక్‌రావ్‌గూడలోని నివాసంలో రాజ్‌కెసిరెడ్డిని ఈడీ అరెస్ట్ చేసింది. ఏపీలోని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు ఇల్లు, కార్యాలయంలోనూ సోదాలు కొనసాగాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన రూ.వేల కోట్ల విలువైన మద్యం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ప్రాథమిక విచారణ జరిపిన ఈడీ అధికారులు.. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్‌ఏ) కింద అభియోగాలు మోపి, తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ స్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు (ఈసీఐఆర్) నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సులో 33 మందిని నిందితులుగా చేర్చారు. వైకాపా ప్రభుత్వ పెద్దల తరఫున మద్యం కుంభకోణంలో అన్నీ తానై వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డితో పాటు వైకాపా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఆ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి, జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నంత కాలం సీఎంవో కార్యదర్శిగా పనిచేసిన విశ్రాంత ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డి, జగన్ ఓఎస్డీ కృష్ణమోహన్‌రెడ్డి, భారతి సిమెంట్స్ పూర్తికాలపు డైరెక్టర్ గోవిందప్ప బాలాజీలతో పాటు ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ డి.వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్, ఎస్పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ పూర్వపు డైరెక్టర్ సజ్జల శ్రీధర్‌రెడ్డి, మద్యం ముడుపుల వసూళ్లలో కీలకంగా వ్యవహరించిన రాజ్ కెసిరెడ్డి తోడల్లుడు ముప్పిడి అవినాష్‌రెడ్డి, వీరి అనుచరులు బూనేటి చాణక్య, టి.కిరణ్ కుమార్‌రెడ్డి, సైఫ్ అహ్మద్‌తో పాటు మద్యం ముడుపుల సొత్తు రూటింగ్ కోసం వినియోగించిన పలు డొల్ల సంస్థల యాజమాన్యాలను నిందితులుగా ఈడీ చేర్చింది. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద మద్యం కుంభకోణం కావటంతో పాటు సరఫరా కంపెనీలు, డిస్టిలరీల నుంచి వసూలు చేసిన దాదాపు రూ.3,200 కోట్ల ముడుపులను కల్పిత, ఊహాజనిత కంపెనీల ద్వారా వివిధ దశల్లో రూటింగ్ చేసి అంతిమ లబ్ధిదారుకు చేర్చినట్లు ప్రాథమికంగా గుర్తించిన ఈడీ.. దర్యాప్తులో మూలాలను వెలికితీస్తోంది.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

### మార్క్ మెమోలు వెబ్‌సైట్‌లో

**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98, 459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది. విద్యార్థులు తమ హాల్ టికెట్ నంబర్ ఉపయోగించి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా తమ మార్క్స్ మెమోను చెక్ చేసుకోవచ్చు.

## పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం

- కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ
- వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047'
- నీతి ఆయోగ్ భేటీలో సీఎం చంద్రబాబు వెల్లడి



**న్యూఢిల్లీ :** పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు. పేదరిక నిర్మూలన, భారీస్థాయిలో ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి లక్ష్యాలుగా స్వర్ణాంధ్ర రోడ్‌మ్యాప్ ప్రకటించారు. గడిచిన రెండేళ్లలో ఏపీ పారదర్శక విధానాల వల్ల రూ. 23 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులని ఆకర్షించా మని వెల్లడించారు. ఆర్టీజీఎస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, 'అవేర్' వంటి ప్రిడిక్టివ్ టూల్స్‌తో ఏపీలో సాంతిక పాలన కొనసాగిస్తున్నామని సీఎం చంద్రబాబు వివరించారు. పెట్టుబడుల కోసం రాష్ట్రాల మధ్య అనారోగ్యకర పోటీ వద్దని సూచించారు. మౌలిక వసతులు, స్థిరమైన విధానాలపై దృష్టి పెట్టాలని ఆయా రాష్ట్రాలకు చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబానికి ఇళ్లు, తాగునీరు, విద్యుత్, డిజిటల్ కనెక్టివిటీ సహా 7 ప్రాథమిక అవసరాలు కల్పించడమే ఏపీ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. వికసిత్ భారత్ 2047 సాధన కోసం ంద్ర ప్రభుత్వం, నీతి ఆయోగ్‌తో కలిసి పనిచేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## సిబిఎస్ఇ ఆన్ స్క్రీనింగ్ లోపాలు

### బయటపెట్టిన 19 ఏళ్ల కుర్రాడు
### ఏకంగా కాన్పూర్ ఐఐటిలో జాబ్

**కాన్పూర్ :** సీబీఎస్ఈ ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్–స్క్రీన్ మార్కింగ్ మూ ల్యాంకన పక్రియలో లోపాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోపాలను బయటపెట్టిన యువతలో 19 ఏళ్ల నిసర్గ అధికారి డా ఒకరు. తాజాగా అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమ సైబర్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్ నిసర్గ అధికారిని ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నియమిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. దీనిపై ఈ విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ మహీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ.. 'నిసర్గ అధికారి ఎంతో నైపుణ్యం ఉన్న యువ ఇంజినీర్. అతడికి చిన్న వయసులోనే అద్భుత మైన సాంతిక సామర్థ్యాలున్నాయి. ఈ నియామ కంతో సైబర్ స్యెరిటీ రంగంలో అతడికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు మా విభాగం బలోపేతం అవుతుందని భావిస్తు న్నాం. గతంలోనూ మా సైబర్ విభాగంలో ఇలా యువ ఇంజినీర్లను నియమించుకున్నాం అని వెల్లడించా రు. కాంట్రాక్టు విధానంలో అతడిని ఐఐటీ కాన్పూ ర్ నియమించుకున్నట్లు యాజమాన్యం తెలిపిం ది. అయితే, అతడి వేతనం, ఇతర వివరాలను విద్యాసంస్థ వెల్లడించలేదు.నిసర్గ అధికారి ఈ ఏడాదే 12వ తరగతి పూర్తిచేశాడు. అతడి కుటుం బంలో ఎవరూ సైబర్ స్యెరిటీ రంగంలో లేరు. తల్లిదండ్రులిద్దరూ ఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్నారు. కోడింగ్ మీదున్న ఆసక్తితో ఆరేళ్ల వయసు నుంచే దాన్ని నేర్చుకోవడం మొదలుపెట్టాడు. ఆరోతరగతికి వచ్చాక.. సైబర్ స్యెరిటీపై దృష్టి పెట్టాడు. 'క్యాప్చర్ ది ఫ్లాగ్' వంటి హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఇటీవల సీబీఎస్ఈలోని ఆన్ స్క్రీన్ మార్కింగ్ పోర్టల్‌లో లోపాలను గుర్తించిన నిసర్గ.. ఆ విషయాన్ని ంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ స్యెరిటీ విభాగం సెర్ట్–ఇన్ దృష్టికి తీసుకెళ్లాడు.

## సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

- దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా
- విపక్షాల తీరుపై మండిపడ్డ బీజేపీ నేత రామచంద్రరావు





**ప్రజానావ, సిద్దిపేట :** సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్ రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహి స్తున్న బీజేపీ జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. రళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగిం చేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండ టంతో ప్రజలు బీజేపీను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

## కామారెడ్డి జిల్లాలో మిస్సింగ్ కలకలం

- తల్లీ ముగ్గురు బిడ్డల అదృశ్యం
- గాలింపు చేపట్టిన పోలీసీలు

**ప్రజానావ, కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా ంద్రంలో ఒ కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమ టవడం తీవ్ర కలకలం రేపుతోంది. గాంధీనగర్‌లో తల్లితో పాటు ముగ్గురు పిల్లలు కనిపించకుండా పోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లి లయ(31), కొడుకు శివ(13), ఇద్దరు కుమార్తెలు బిందు(16), దివిజ(08) ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం బయటకు వెళ్లిన నలుగురు ఇంటికి తిరిగి రాలేదు. వారి కోసం వెతికినా ఆచూకీ లేకపోవడంతో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ సు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్స్ వివరాలు పరిశీలిస్తున్నారు. నలుగురు ఒసారి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వీరి మిస్సింగ్‌కు కుటుంబకలహాలే కారణమని తెలుస్తోంది. గాంధీనగర్‌కు చెందిన లయ అనే మహిళకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్యాభర్తల మధ్య వివాదాలు ఉన్నప్పటికీ రానురానూ తీవ్రమైనట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇరు కుటుంబాల సభ్యులు పంచాయితీ నిర్వహించి.. ఇరువురూ కలిసుండేలా ఒప్పించా రు. ఇందులో భాగంగా భార్యాభర్తలు, పిల్లలతో కలిసి గాంధీనగర్‌లో ఉంటున్నారు. మళ్లీ గొడవలు మొదటికి రావడంతో మనస్థాపం చెందిన లయ తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పిల్లలను తీసుకుని బయటకు వెళ్లిన లయ తిరిగి రాకపోవడంతో.. భర్త, బంధువులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ప్రేమజంట కనిపిస్తే బెదిరించి దోపిడీ

**ప్రజానావ, హన్మకొండ :** ఏకాంతంగా ఉన్న లవర్సే వారి టార్గెట్. ఎక్కడైనా ఒంటరిగా ప్రేమ జంట కనిపిస్తే చాలు దోపిడీలకు పాల్పడుతుంటారు. ప్రేమ జంటలను బెదిరించి దోపిడీకి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. కాజీపేటకు చెందిన బౌరి పవన్ సింగ్, రవీందర్ సింగ్, సికిందర్ సింగ్ ముగ్గురు కలిసి ఈ నెల 7న ఉర్సు గుట్ట ప్రాంతంలో ఓ యువతి, యువకుడు బైక్‌పై వెళ్లడాన్ని గమనించారు. వారు ఏకాంతంగా గడుపుతుండా సెల్‌ఫోన్‌లో ఫొటోలు తీసి డబ్బులు ఇవ్వకుంటే మీ తల్లిదండ్రులకు చెబుతామని బెదిరించారు. తమ దగ్గర డబ్బులు లేవని బతిమాలిన వినకుండా సదరు జంటపై దాడికి పాల్పడి చేతికి ఉన్న బంగారు ఉంగరాలు, గొలుసులు లాక్కున్నారు. యువతి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. కాగా, వారి వద్ద దోచుకున్న సొత్తును విక్రయించేందుకు వరంగల్ వెళ్లగా పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి బంగారు ఉంగరం, గొలుసులు, మూడు సెల్‌ఫోన్స్, బైక్‌ను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ స్వామి తెలిపారు.

## మోడీ పాలనలో సామాన్యుల బతుకు దుర్భరం

- మీనాక్షినటరాజన్‌పై తెలంగాణలో ఎక్కడా కేసు లేదు
- గృహిణులను ఇబ్బందిపెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

**ప్రజానావ, హైదరాబాద్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో దేశంలో సామాన్యుడికి ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని తెలంగాణ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల పెరుగుదలతో బతుకుడే కష్టంగా మారిందన్నారు. నిత్యావసర ధరలు పెరుగుతూ పోతున్నాయని అన్నారు. పెట్రోల్, డీజిల్ నిత్యవసరాల ధరలు రోజురోజు పెరిగిపోతున్నాయని ధ్వజమెత్తారు. గృహిణులను ఇబ్బంది పెట్టేలా ఎల్పీజీ గ్యాస్ ధరలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీ వేదికగా మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా జాతీయస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు చేపట్టాల్సిన ఉద్యమ కార్యాచరణపై ఏఐసీసీ సమావేశంలో చర్చించామని మహేశ్ గౌడ్ తెలిపారు. తెలంగాణలో ఎక్కడా మీనాక్షి నటరాజన్‌పై కేసు నమోదు కాలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్షతో ఉద్దేశపూర్వకంగా మహిళా అనిడా చూడకుండా మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరించారని ఆగ్రహించారు. ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు.. దేశ చరిత్రలో ఇలా ఎప్పుడు జరగలేదని చెప్పుకొచ్చారు. బీజేపీ వినాశకర రాజకీయాలు చేస్తోందని మహేశ్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## కవిత టీఆర్ఎస్ పార్టీకి చిక్కులు

- పార్టీ గుర్తింపుపై ఈసీకి 700 అభ్యంతరాలు
- త్వరలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలవనున్న తెలంగాణ రక్షణ సేన బృందం

**న్యూఢిల్లీ:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రకటించిన కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' పేరుతో పార్టీని ప్రారంభించాలని కవిత నిర్ణయించిన నేపథ్యంలో, 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త పేరుపై వివాదం నెలకొంది. ఈ అంశంపై పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. సమాచారం ప్రకారం, మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న 'తెలంగాణ రాష్ట్ర సామాజిక సేన' సంస్థ కూడా 'టీఆర్ఎస్' అనే పేరును తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఆ సంస్థకు చెందిన దయానంద్ మహాదేవ్ మావ్‌డ్యాల్ కవిత పార్టీ ప్రకటనకు ముందే ఈ మేరకు ఎన్నికల సంఘానికి దరఖాస్తు సమర్పించినట్లు సమాచా రం. మరోవైపు, ఈ పేరుపై భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో 'టీఆర్ఎస్' పేరు ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతర రాజకీయ సంస్థలకు కేటాయించవద్దని కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది.

**700 అభ్యంతరాలు..**

కవిత పార్టీ పేరుకు సంబంధించిన ప్రకటన వెలువడిన తర్వాత పెద్ద ఎత్తున ప్రజా అభ్యంతరాలు కూడా నమోదైనట్లు సమాచారం. సుమారు 600 నుంచి 700 వరకు అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇక తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే నమోదైన కొన్ని రాజకీయ పార్టీలు కూడా ఈ పేరుపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త పేరును ఉపయోగించడాన్ని వ్యతి రేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు తెలుస్తోంది. ఈ వివాదంపై తమ వాదనను వినిపించేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా త్వరలో కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసే అవకాశ ము న్నట్లు సమాచారం. వివిధ వర్గాల నుంచి పెద్ద సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, 'తెలంగాణ రక్షణ సేన'కు 'టీఆర్ఎస్' అనే సంక్షిప్త పేరు దక్కుతుందా లేదా అన్నది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.



## అద్దె భవనాలకు స్వస్తి

(మొదటిపేజీ తరువాయి)

లక్ష్యంగా ఈ నిర్మాణాలు చేపడతామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత కూడా అనేక రెవెన్యూ కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, కనీస వసతుల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా మండలాల పునర్విభజన చేపట్టడంతో పరిపాలనలో సమస్యలు తలెత్తాయని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త మండలాలకు అవసరమైన పోస్టులను మంజూరు చేసి పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేసినట్లు తెలిపారు. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో కూడా ఆధునిక సౌకర్యాలతో సమీకృత కార్యాలయ భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి సమీకృత భవనాలు నిర్మిస్తున్నామని తెలిపారు. గచ్చిబౌలి, మేడ్చల్, పటాన్‌చెరు, కోహెడ ప్రాంతాల్లో ఇప్పటికే భవన నిర్మాణ పనులు ప్రారంభమైనట్లు చెప్పారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాల్లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ల సంఖ్యను దృష్టిలో ఉంచుకొని భవనాలు నిర్మించనున్నట్లు వెల్లడించారు. రెండు డీఐజీ కార్యాలయాలు, నాలుగు జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, 52 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను నాలుగు వేల నుంచి 10వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఒకే నమూనాలో నిర్మించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల గుర్తింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని మంత్రి పేర్కొన్నారు. ఈ అంశంపై త్వరలోనే జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

(మొదటిపేజీ తరువాయి)

సీఎం స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. అంతర్జాతీయ విద్యాసంస్థలను ఆకర్షించే క్రమంలో హైదరాబాద్‌లో యూనివర్సిటీ ఆఫ్ లండన్ ఆఫ్‌షోర్ క్యాంపస్ ఏర్పాటు కావడం కీలక ముందడుగుగా అభివర్ణించారు. దేశ ఆర్థికాభివృద్ధికి కీలక కేంద్రాలుగా ఉన్న ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధి కోసం 'ఎం–6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ ఆరు ప్రధాన నగరాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేటాయించాలని కోరారు. అదేవిధంగా రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), మెట్రో రైలు రెండో దశ, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి అవసరమైన అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల స్థాపనకు కేంద్ర మద్దతు ఇవ్వాలని కోరారు. సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై చర్చించారు. మూసీ రివర్‌ఫ్రంట్ అభివృద్ధి, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో రెండో దశ తదితర అంశాలపై కేంద్ర సహకారం కోరినట్లు సమాచారం.

## ప్రభుత్వానికి సిగ్గుండాలే..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మా ట్లాడారు. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యు త్‌ను ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించిన కవిత, అధికారంలోకి వచ్చిన ప్పటి నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్య వసాయ శాఖపై ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయకుండా పరిశ్రమగా గుర్తించి, పారిశ్రామిక వేత్తలకు కల్పిస్తున్న సౌకర్యాలను రైతులకు కూడా అందించాలని ప్రభుత్వానికి సూచించారు. రైతును ఆర్థికంగా బలోపేతం చేసి గౌరవప్రదమైన స్థాయికి తీసుకెళ్లేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నామని కవిత పేర్కొన్నారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయం, రైతుకు గౌరవం కల్పించడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమ ని స్పష్టం చేశారు. రైతు భరోసా, రుణమాఫీ అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని, మృగశిర కార్తె ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా నిధులు విడుదల కాలేదని విమర్శించారు. దీంతో పెట్టుబ డుల కోసం రైతులు మళ్లీ అప్పులు, తాకట్టుల బాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారం రైతులపైనే మోపడంతో పాటు, క్వింటాకు ఆరు కిలోల తరుగు పేరుతో దోపిడీ జరుగుతోందని ఆరోపించారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించకపోవడమే నిదర్శనమన్నారు. రైతు భరోసా పథకాన్ని పలుమార్లు వాయిదా వేసిందని, రుణమాఫీ ప్రక్రియ కూడా పూర్తికాలేదని విమర్శించారు.

**ప్రాజెక్టులపై సవతి ప్రేమ**

నల్లగొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతోందని కవిత ఆరోపించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండ జిల్లాకు కూడా నీరు అందించాలని కోరారు. అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించిన ఆమె, ప్రభుత్వంలో ఉన్న కొందరు మంత్రులే పెద్దఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. ఆ భూముల రక్షణ కోసం రైతులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. రైతు డిస్కం పేరుతో విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించిన కవిత, రైతు ప్రయోజనాల పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజలు తమ పార్టీకి సలహాలు, సూచనలు అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పది తీర్మానాలను ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం ప్రతిపాదనను విర మించుకోవడం, యూరియా యాప్‌ను రద్దు చేయడం, బకాయి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయడం, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా వర్తింపజేయడం, రైతు కూలీ లకు రూ.12 వేల ఆర్థిక సాయం అందించడం, రైతు సమ స్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేపట్టడం వంటి అంశాలపై తీర్మానాలు చేసినట్లు వెల్లడించారు.




## చమురు నౌకలో క్షిపణి వార్‌హెడ్

(మొదటిపేజీ తరువాయి)

భారతీయ సిబ్బంది ఎవరూ లేరు. మే 26న ఒమన్ తీర ప్రాంతంలో ప్రయాణిస్తుండగా నౌక దిగువ భాగంలో పేలుడు సంభవించింది. అయినప్పటికీ నౌక తన ప్రయాణాన్ని కొనసాగించి భారత జలాల్లోకి చేరుకుంది. అనంతరం నౌక కింది భాగంలో పేలని పేలుడు పదార్థం ఉన్నట్లు ఇండియన్ ఓషన్ రీజియన్ ఇన్ఫర్మేషన్ ఫ్యూజన్ సెంటర్‌కు సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన భారత నౌకాదళం, కొచ్చి కేంద్రంగా పనిచేస్తున్న సదరన్ నేవల్ కమాండ్ ఆధ్వర్యంలో ఎక్స్‌ప్లోజివ్ ఆర్డినెన్స్ డిస్పోజల్ (ఈఓడీ) బృందాన్ని రంగంలోకి దింపింది. పరిశీలనలో నౌక కింది భాగాన్ని చీల్చుకుని వచ్చిన క్షిపణి వార్‌హెడ్ ఇంధన ట్యాంక్‌లో ఇరుక్కుపోయినట్లు గుర్తించారు. ఇంధన ట్యాంక్‌కు సమీపంలో వార్‌హెడ్ ఉండటంతో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించిన నిపుణుల బృందం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దానిని సురక్షితంగా తొలగించింది. అనంతరం పేలుడు పదార్థాన్ని భద్రమైన ప్రాంతానికి తరలించారు. ప్రమాదకర పరిస్థితుల్లో చేపట్టిన ఈ ఆపరేషన్ భారత నౌకాదళం సాంకేతిక నైపుణ్యాన్ని, పేలుడు పదార్థాల నిర్వీర్యంలో ఉన్న సామర్థ్యాన్ని మరోసారి చాటిచెప్పిందని నౌకాదళ అధికారులు పేర్కొన్నారు. అయితే ఆ క్షిపణిని ఎవరు ప్రయోగించారు? అది ఎలా నౌకను తాకింది? అనే అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు.

# ప్రకృతి పంటలే ఆరోగ్యానికి రక్ష

- రసాయన పంటలతో రకరకాల రోగాలు
- రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటాం
- రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్



**ప్రజానావ, కరీంనగర్ :** దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని ంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన ంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి. ప్రస్తుతం.. భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయింది. రోగానికి కారకులం మనమే.. నివారించగలిగేది మనమే. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహిం చేందుకు ంద్ర ప్రభుత్వం బ్జడెట్‌లో రూ.2,400 కోట్లు టాయించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు.. మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత రైతులు కోటీశ్వరులవుతారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతు న్నారు. రైతులు గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ముందుగా సేంద్రీయ సాగు చేసే వాళ్లు కోటీశ్వరులు కావొచ్చు. బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తు న్నాం. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధా కరం. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానన్నారు.. ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంట కు మద్దతు ధర ఇచ్చేలా చూస్తాం. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి ఆయిల్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నాం. అందు మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ంద్రమంత్రి తెలిపారు.

# ముగిసిన బదిలీల ప్రక్రియ

- ఆరోగ్యశాఖలో 157 డాక్టర్లలో 4,869 మంది ఉద్యోగుల బదిలీ



**ప్రజానావ, హైదరాబాద్ :** రాష్ట్ర ఆరోగ్యశాఖలో భారీ స్థాయిలో చేపట్టిన బదిలీల పక్రియ విజయవంతంగా పూర్తయింది. వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ప్రభుత్వ వైద్య సంస్థల్లో మానవ వనరుల సమతుల్యతను కాపాడుతూ ప్రభుత్వం 157 డర్లలో మొత్తం 4,869 మంది ఉద్యోగులను బదిలీ చేసింది. బదిలీల్లో అత్యధికంగా పబ్లిక్ హెల్త్ డైరెక్టరేట్ పరిధిలో 2,258 మంది ఉద్యోగులు బదిలీ అయ్యారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖలోని వివిధ విభాగాలు, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, టీచింగ్ హాస్పిటళ్లలో అవసరాలకు అనుగుణంగా డాక్టర్లు, నర్సులు, పారామెడికల్ సిబ్బందిని పునర్వ్యవస్థీక రించారు. త్వరలో రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, అనుబంధ టీచింగ్ హాస్పిటళ్లలో నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) తనిఖీలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ప్రభుత్వం బదిలీల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంది. ఎన్ఎంసీ నిర్దేశిరచిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రతి మెడికల్ కాలేజీలో అవసరమైన సంఖ్యలో అధ్యాపకులు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా బదిలీలను నిర్వహించింది. అదే సమయంలో ఒ హాస్పిటల్ నుంచి పెద్ద సంఖ్యలో ఉద్యోగులను ఒసారి బదిలీ చేస్తే రోగులకు అందే సేవలపై ప్రభావం పడే అవకాశం ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఈ నేపథ్యంలో వైద్య సేవలకు ఆటంకం కలగకుండా బదిలీల పక్రియను ప్రణాళికాబద్ధంగా అమలు చేసింది. పక్రియలో భాగంగా ఒ స్టేషన్‌లో నాలుగు సంవత్స రాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేసిన ఉద్యోగులకు మాత్రమే బదిలీకి అవకాశం కల్పించింది. నాలుగు సంవత్సరాల కంటే తక్కువ సర్వీస్ ఉన్న ఉద్యోగులకు బదిలీల అవకాశం కల్పిస్తే జిల్లాల్లోని ఆసుపత్రుల్లో డాక్టర్లు, నర్సులు, ఇతర సిబ్బంది కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ విషయంలో గతంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశాఖ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల స్థాయిలోనే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను, జిల్లా ంద్రాల్లోని టీచింగ్ హాస్పిటళ్లను బలోపేతం చేస్తోంది. ప్రజలకు అవసరమైన వైద్య సేవల్లో దాదాపు 90 శాతం సేవలను జిల్లా స్థాయిలోనే అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు, మానవ వనరులను పెంచుతోంది. ఇదే వ్యూహంలో భాగంగా ఇటీవల నియామకాలు పొందుతున్న డాక్టర్లు, స్టాఫ్ నర్సులు, పారా మెడికల్ సిబ్బందికి డా గ్రామీణ మరియు జిల్లా స్థాయి వైద్య సంస్థల్లోనే పోస్టింగ్‌లు ఇస్తోంది. దీనివల్ల గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సిబ్బంది కొరత తగ్గడంతో పాటు ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందించే ప్రయత్నం చేస్తోంది. హైదరాబాద్, వరంగల్ వంటి పట్టణాల్లోని ప్రభుత్వ హాస్పిటళ్లకు వచ్చి ట్రీట్‌మెంట్ తీసుకునే పేషెంట్లకు రవాణా, ఇతర ఖర్చుల భారం ఉంటోంది. ఈ నేపథ్యంలో జిల్లాల్లోనే అవసరమైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. బదిలీల పక్రియను పారదర్శకంగా, వైద్య సేవల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్వహించడం ద్వారా రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం మరో కీలక అడుగు వేసిందని ఆరోగ్యశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. దిలీల్లో దీర్ఘకాలం హైదరాబాద్ వంటి ఒ స్టేషన్‌లో పనిచేసిన వారిని బదిలీ చేయడంతో.. జిల్లాల్లో సుదీర్ఘకాలం పని చేసిన డాక్టర్లు, సిబ్బందికి హైదరాబాద్‌కు వచ్చే అవకాశం దక్కింది. ఈ నేపథ్యంలో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో పేషెంట్లకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని డాక్టర్లు చెబుతున్నారు.

# గురుకుల విద్యలో మరో ముందడుగు

- అణగారిన వర్గాల విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యే లక్ష్యం
- డిగ్రీ కళాశాలలకు యూజీసీ స్కేలు
- కొత్త కోర్సులు, 9 కొత్త సీఓఈలు, ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సాయం
- టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ మూడో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో కీలక నిర్ణయాలు
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ప్రజానావ, హైదరాబాద్ :** సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన, ప్రపంచ స్థాయి విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యను సామాజిక మార్పుకు ప్రధాన ఆయుధంగా భావిస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూ ఆర్ఈఐఎస్) మూడవ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావే శం గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగా ణ సచివాలయంలోని మంత్రి ఛాంబర్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, డిజిటల్ విద్య, ఉపాధ్యాయ సంక్షేమం, ఉన్నత విద్య అవకాశాల విస్తరణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలను బోర్డు ఆమోదించింది. డిగ్రీ కళాశాలల నిర్వహణ కోసం ప్రత్యేక పరిపాలనా విభాగాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలుపై సానుల నిర్ణయం. తీసుకున్నారు. డిగ్రీ కళాశాలలకు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు. ఉన్నత విద్య కోసం దేశ, విదేశీ విశ్వవిద్యాలయాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ఆర్థిక సహాయం అందించేందుకు ఆమోదం లభించింది. 9వ తరగతి నుంచే నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసేందుకు మరో 9 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభించాలని నిర్ణయం. క్రాఫ్ట్ టీచర్లు, ఆర్ట్ టీచర్లను టీజీటీలుగా గుర్తించే ప్రతిపాదనకు ఆమోదం. సెలవు రోజుల్లో విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు 'ఫోన్ మిత్ర' సౌకర్యం ఏర్పాటు చేయాలని నిర్ణయం. రాష్ట్ర కార్యాలయంలో భర్తీ చేసే పోస్టులకు రోస్టర్ విధానం అమలు చేయాలని తీర్మానం. భవిష్యత్ ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకుని డిగ్రీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయం. హైదరాబాద్‌లో టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ ఆధ్వర్యంలో ఫార్మసీ కళాశాల స్థాపనకు సూత్రప్రాయ ఆమోదం. గురుకుల విద్యార్థుల విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఫౌండేషన్ సెంటర్లను బలోపేతం చేయడం, అదనపు స్జబెక్ట్ నిపుణులను నియమించడం. క్రీడలు, వృత్తి విద్య అభివృద్ధి కోసం స్పోర్ట్స్ కోచ్‌లు, వొషనల్ లెక్చరర్ల సేవలను కొనసాగించడం.డిగ్రీ విద్యార్థుల్లో విద్యా ఏకాగ్రత పెంపు కోసం మొబైల్ ఫోన్ వినియోగంపై అమలులో ఉన్న నిబంధనలను కొనసాగించడం. విద్యార్థుల పోషకాహార ప్రమాణాలు మెరుగుపరిచేందుకు అన్ని గురుకులాల్లో ఉమ్మడి మెనూ విధానాన్ని అమలు చేయడం. పార్ట్‌టైమ్ ఉపాధ్యాయుల పారితోషికాలను పెంచేందుకు ఆమోదం. 133 విద్యాసంస్థలకు సొంత భవనాలు రాష్ట్రవ్యాప్తంగా అద్దె భవనాల్లో కొనసాగుతున్న 133 గురుకుల విద్యాసంస్థలకు శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ప్రత్యే కంగా చర్చించాలని బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ తీర్మా నించింది. విద్యార్థులకు అత్యుత్తమ మౌలిక సదు పాయాలు కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనమని సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ మాట్లాడుతూ... డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయా లకు అనుగుణంగా విద్య ద్వారానే సామా జిక సాధికారత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల పిల్లలు ప్రపంచ స్థాయి విద్యను అం దుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గురుకుల విద్యా వ్యవస్థను దేశాని ఆదర్శంగా తీర్చిదిద్దేం దుకు ప్రభుతవ్ం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, ఉన్నత విద్య అవకాశాల విస్తరణ, సాంతిక విద్య ప్రోత్సాహానికి మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ నవీన్ నికోలస్, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి విజయేంద్ర బోయి, విద్యాశాఖ ప్రిన్సి పల్ సెక్రటరీ వెంకటేష్ ధోత్రే, బోర్డు ఆఫ్ గవర్నర్ కౌన్సెల్ సభ్యులు ప్రొఫెసర్ కాశీం, టీజీఎస్‌డబ్ల్యూ ఆర్ఈఐ ఎస్ కార్యదర్శి (ఎఫ్ఏసీ) కంభంపాటి శారద, సీతాలక్ష్మి, టీజీఆర్ఈఐఎస్ కార్యదర్శి డాక్టర్ జి. ఉషారాణి, బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుషన్ కార్యదర్శి అభిలాష అభినవ్, ప్రొఫెసర్ డీఎస్ఆర్ రాజేందర్ సింగ్, ఓఎస్‌డీ వై.జె. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యూచర్ సిటీని రద్దు చేస్తాం

- జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి
- మీనాక్షనటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు
- వందకోట్ల ప్రజాధనంతో సీఎం సొంతిల్లు నిర్మాణం
- మాజీ మంత్రి హరీష్‌రావు ఘాటు విమర్శలు



**ప్రజానావ, హైదరాబాద్ :** ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను డా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటి పలువురు రైతులు ఈ భూములపై సులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పైను ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమాచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ సును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ సును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరం గ సవాల్ విసిరారు. రూ.100 కోట్లతో తన నివా సం సమీపంలో బోధి పెవిలియన్ పేరు తో సీఎం రేవంత్‌రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ. 10 కోట్లు టాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

- రంగోలి మహిళలకు బహుమతి ప్రదానంలో పొన్నం మంజుల

**ప్రజానావ, కరీంనగర్ :** మహిళలు పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి పొన్నం మంజుల అన్నారు. చిగురుమామిడి మండల ంద్రంలోని రైతు వేదికలో జనవరిలో జరిగిన రంగోలి కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కుటీర పరిశ్రమలను నెలకొల్పి ఉపాధిని పొందే అవకాశం పొందవచ్చని అన్నారు. ప్రభుత్వం ద్వారా మహిళలకు రాయితీతో రుణాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కె ట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తహసీల్దార్ ముద్దసాని రమేష్, సర్పంచ్ ఆకవరం భవాని, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్, సెర్ప్ ఏపిఎం రజిత, విజయలక్ష్మి మం డల సమాఖ్య పాలకవర్గ సభ్యులు రజిత, అరుణ, స్వప్న, సీసీలు రాజేశం, సత్యనారాయణ, వెంకటేష్, రమేష్, వీవోఏలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండంలో నిరుద్యోగులకు శిక్షణ

- 3 నెలలపాటు కార్పొరేట్ స్థాయి ఉచిత శిక్షణ
- 20వేల మంది పోలీసులను తయారు చేయడమే లక్ష్యం
- రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి

**ప్రజానావ, గోదావరిఖని :** రామగుండం నియోజక వర్గ నిరుద్యోగులకు ఒ చోట ఉచిత శిక్షణ ఇచ్చేందుకు హైదరాబాద్ లో ని పీజేఆర్ సంస్థ ముందుకు వచ్చిందని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. నగర పాలక కార్యాలయంలోని ఆయన చాంబర్‌లోని గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు, ముఖ్యంగా పోలీస్ ఉద్యోగాలు సాధించే లక్ష్యంగా ఎదురుచూస్తున్న నియోజక వర్గంలోని యువతీ యువకులకు ఒ చోట 3 నెలల పాటు కార్పొరేట్ స్థాయి ఉచిత శిక్షణ ఇస్తారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సూచనల మేరకు పీజేఆర్ సంస్థ నిర్వాహకుడు పీ.జగదీశ్వర్ రెడ్డి ముందుకు వచ్చారనీ, మున్సిపల్, సింగరేణి సహకారంతో స్థానిక స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, సింగరేణి పాఠశాలలో ప్రత్యేక గదులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం మున్సిపల్ ఆఫీసులో శుక్రవారం నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక కౌంటర్ తెరచి ఉంటుందనీ, ఆసక్తి గల నిరుద్యోగులు దరఖాస్తులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ శిక్షణలో అభ్యర్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేస్తారన్నారు. కోడింగ్ విధానంలో పరీక్ష ఉంటుందన్నారు. నిష్ణాతులైన 10 మంది శిక్షకులచే కోచిం గ్ ఉంటుందన్నారు. గ్రూప్, ఫారెస్టు, పోలీస్, టెట్, తదితర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే లక్ష్యంతో నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండే ఇక్కడే కార్పొరేట్ స్థాయిలో శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన వసతి ఉంటుందన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిర్వాహకులు జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటి వరకు 47 నియోజకవర్గాల్లో నిరుపేద నిరుద్యోగులకు కార్పొరేట్ తరహాలో ఉచితంగా శిక్షణ ఇచ్చామనీ, 13 వేల మంది ఉద్యోగాలు సాధించారని, ముఖ్యంగా 20 వేల మంది పోలీసులను తయారు చేయాలన్నదే తమ సంస్థ లక్ష్యమన్నారు. స్థానిక ఎమ్మెల్యే సూచ నల మేరకు రామగుండం నియోజక వర్గ నిరు ద్యోగులకుడా 3 నెలలపాటు ఉచిత శిక్షణ ఇవ్వ డానికి ముందుకు వచ్చినట్లు తెలిపారు. సమావే శంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెరగాలి

**డీఈఓలకు విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశాలు**

**ప్రజానావ, హైదరాబాద్ :** డీఈఓలకు తెలంగాణ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్.. డీఈఓలకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పాఠశాలలు పున:ప్రారంభానికి ముందే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. విద్యార్థుల అభ్యాస ఫలితాలు, విద్యా నాణ్యత మెరుగుదలకు అన్ని పాఠశాలల్లో అకాడమిక్ ప్యానెల్ తనిఖీలు నిర్వహించాలని మార్గనిర్దేశర చేశారు. ఏ పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత ఉండదని అన్నారు. పాఠశాల మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా నిర్వహించాలని నవీన్ నికోలాస్ దిశానిర్దేశర చేశారు. విద్యార్థు ల అభ్యాస ఫలితాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రాథమిక అక్షరాస్య త, సంఖ్యాజ్ఞానం బలోపేతం చేయడంతో పాటు ప్రీ–ప్రైమరీ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్దేశిరచారు. యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర విద్యార్థుల హక్కుల పంపిణీని సకా లంలో పూర్తి చేయాలని మార్గనిర్దేశర చేశారు. అన్ని పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నాణ్యత, తయారీ, వడ్డింపు పక్రియలను నిరంతరం పర్యవేక్షిం చాలని నవీన్ నికోలాస్ ఆదేశించారు. విద్యార్థుల నమోదు పెంపు కార్యక్రమాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. 2026–27 విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదల సంవత్సరంగా మార్చేందుకు సమష్టి కృషి, నిబద్ధతతో పనిచేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలాస్ సూచించారు.

## ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావం

**ఆరుతడి పంటలు వేసుకుంటే మంచిది**

**విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు**

**ప్రజానావ, ఖమ్మం :** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో అధిక నీరు అవసరం ఉన్న వరి, మిరప వంటి పంటలకు బదులుగా నూనె గింజలు, పప్పుధాన్యా లు, తృణధాన్యాలు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ రైతులకు సూచించారు. గురువారం సింగరేణి మండల పరిధిలోని పలు విత్తనాల దుకాణాలను ఏడీఏ తనిఖీ చేశారు. అనంతరం సీతారాంపురం, అప్పాయిగూడెం గ్రామాల్లో రైతులతో సమావేశమై వ్యవసాయ సూచనలు చేశారు. భూమిలో తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు విత్తుకోవాలని, లైసెన్స్ పొందిన విత్తన డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. గ్రామాల్లో తిరుగుతూ ఎవరైనా అనుమతి లేకుండా విత్తనాలు విక్రయిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించే దిశగా యూరియాకు ప్రత్యామ్నాయంగా నానో యూరియా, డీఏపీకి ప్రత్యామ్నాయంగా నానో డీఏపీ వినియోగించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భట్టు అశోక్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) బి.నరేష్, ఎస్.మున్నీ పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
**విలేకరులు కావలెను**
రెండు తెలుగు రాష్ట్రాల్లో వేగంగా విస్తరిస్తున్న తెలుగు దినపత్రిక ప్రజానావలో పని చేయుటకు మా సంస్థ ఆహ్వానం పలుకుతోంది
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను.
మండలాలు, అర్బన్, పట్టణ కేంద్రాల్లో పనిచేసే వారికి కనీస అర్హత ఇంటర్మీడియట్
స్టాఫ్ రిపోర్టర్, ఆర్‌సీ ఇన్‌చార్జీలకు కనీస అర్హత డిగ్రీ ఉండాలి
మీ బయోడేటాను ఇప్పుడే ఈ నెంబర్లకు వాట్సాప్ చేయండి
9948433277, 9014966169

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

- భక్తుల కోసం ఆర్టీసీప్రత్యేక సర్వీసులు
- రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**ప్రజానావ, సిద్దిపేట :** రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా ంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టవ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## టూవీలర్‌ను ఢీకొట్టిన ట్యాంకర్

**ఇద్దరికి తీవ్ర గాయాలు**

**ప్రజానావ, నిజామాబాద్ :** ట్యాంకర్ బైక్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన సిరికొండ మండల ంద్రంలోని హుస్సేన్ నగర్ వెళ్లే దారిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలో గురు వారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. సిరికొండ వైపు నుం చి వస్తున్న ట్యాంకర్ తుంపల్లి వైపు నుండి బైక్ పై సిరికొండ వెళ్తున్న తూం పల్లి గ్రామానికి చెందిన సాయిలు, అశోక్ ఎదురెదురుగా ఢీకొన్నారు. ఈ ఘటనలోబైక్‌పై ఉన్న సాయిలు, అశోక్ కింద పడడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా వారికి చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో ఆసుపత్రికి తరలించారు.



# మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ!

EDITORIAL

మామూల వావాయి చెప్పుల... ముతక చీర.. చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిన మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలలేరు. అయినా మేనల్లడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమల రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి.. అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయుల యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీల, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యుల భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికి సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాల్లబేరానికి వచ్చారు. మమతాబెనర్జీకి వరుస దెబ్బల తగులతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజుల్లో మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాల చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలే ఇంతగా దెబ్బతిన్న దాఖాలలు ఏ రాష్ట్రంలోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటి అసెంబ్లీలో ఎమ్మెల్యేల వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీల తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘష్ తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాళీపాద సోరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ డా తిరుగుబాటు దారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేల, ఎంపీల్లో చీలికల, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన తరుణంలో.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటల ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు. టీఎంసీ అగ్రనేతలగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేల.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కుల లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. సోని యాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాల చెబుతున్నాయి. విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవ కాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎం సీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీ య ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాల వెల్లడించాయి. టీఎంసీ విలీ న ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకుల తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమాలు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. కాంగ్రెస్‌కు చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీ తోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెసతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజ యం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు. అయితే ఆమె పార్టీనిసరిగా నడపలేరని తాజా పరిణామాల రుజువు చేస్తున్నాయి. కానీ అరాచక పాలన సాగించిన పాపానికి ఆమెకు భవిష్యత్ ఉంటుందా అన్నది అనుమానమే.

# పటాన్‌చెరు అగ్రికల్చర్ మార్కెట్ రాష్ట్రానికే రోల్ మోడల్

• ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**ప్రజానావ,పటాన్‌చెరు:** పటాన్‌చెరు ప్రాంత సమగ్ర అభివృద్ధి, వ్యాపార విస్తరణతో పాటు స్థానికులకు ఉపాధి అవకాశాల పెంపే లక్ష్యంగా పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్‌ను తెలంగాణ రాష్ట్రంలోనే నంబర్ వన్ ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దుతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రకటించారు. గురువారం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించారు. అక్కడ జరుగుతున్న వివిధ ప్రగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మార్కెట్ భవిష్యత్తు కార్యాచరణపై పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల క్రితం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ఈ వ్యవసాయ మార్కెట్ యార్డు ఏర్పాటయిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకు మార్కెట్ ప్రగతికి దశలవారీగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే ప్రస్తుతం రూ.20 కోట్ల 46 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అత్యంత ఆధునికంగా 172 దుకాణాలను నిర్మిస్తున్నామన్నారు. నిర్దేశించిన గడువులోగా ఈ పనులను పూర్తి చేసి లైసెన్స్ కలిగిన వ్యాపారస్తులకు త్వరలోనే అందజేస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మార్కెట్ యార్డు పరిధిలో సరికొత్త ప్రాజెక్టులకు శ్రీకారం చుడుతున్నట్లు వెల్లడించారు. ఇక్కడ మేకల మండి, చేపల మార్కెట్ ఏర్పాటు చేసేందుకు తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు ఆధునిక స్లాటర్ హౌస్, వ్యర్థాల శుద్ధీకరణ కోసం ప్రత్యేకంగా ఎస్టీపీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. మార్కెట్‌లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేలా ప్రత్యేక వ్యవస్థను తెస్తున్నామని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ నూతన ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక మేకల మండి ఏర్పాటుకు అవసరమైన స్థలం కోసం మార్కెట్ సమీపంలోని రైల్వే శాఖకు చెందిన 38 ఎకరాల భూమిని బదలాయించాలని గతంలోనే అప్పటి మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ద్వారా కేంద్రానికి విన్నవించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు అతి త్వరలోనే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి ప్రత్యేకంగా చర్చించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ నిధులతో పాటు మార్కెట్‌కు వచ్చే ఆదాయాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ దీర్ఘకాలిక మాస్టర్ ప్లాన్‌ను అమలు చేస్తామని, మార్కెట్ ఆదాయం పెంపొందించేందుకు అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యాపారులు, స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారుల ఉమ్మడి సహకారంతో ఈ మార్కెట్‌ను రాష్ట్రంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మార్కెటింగ్ విభాగం డిఈ రవీందర్, మార్కెట్ కార్యదర్శి సునీల్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా నిత్య కల్యాణం



**ప్రజానావ, భద్రాచలం:** దక్షిణ అయోధ్యగా విరాజుల్లుతున్న భద్రాచల సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గురువారం ఉద యం 4 గంటలకే అర్చక స్వాములు ఆలయ తలుపులు తెరిచి సుప్ర భాత సేవ నిర్వహించారు. ఆరాధన, అర్చన బాల భోగం నివేదన అనంతరం భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఎనిమిది గంటలకు ఉత్సవ మూర్తులను వధూవరులుగా అలంకరించి మంగళ వాయిద్యాలతో బేడ మండపం వద్దకు వేంచేసి పుణ్యాహవచనం, యో క్తధారణ గావించి కన్నుల పండువగా నిత్యకళ్యాణాన్ని నిర్వహించారు. భక్తులు జైశ్రీరామ్, జై జై శ్రీరామ్ అంటూ జై జై నినాదాలు పలికారు . సాయంత్రం 6 గంటలకు ఘనంగా దర్బార్ సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే దామోదర్ రావు, ఆలయ సూపరిడెంట్ లింగాల సాయిబాబా, అర్చకులు, వేద పండితులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అటవీ శాఖ ప్రజా-పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**ప్రజానావ, భద్రాచలం:**సుస్థిర అభివృద్ధి, సహజ వనరుల నిర్వహణ, జీవ వైవిధ్య పరిరక్షణ భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై చర్చించేందుకు ఐటీసీ మిషన్ సునెహ్రా కల్ (ఎమ్ఎస్‌కే ) అటవీ శాఖ సహకారంతో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి (డిఎఫ్ఓ ) కిష్టా గౌడ్, అటవీ విభాగ అధికారి (ఎఫ్ డి ఓ ) బాబు ఆర్., ఐటీసీ యూనిట్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ శైలేందర్ సింగ్, ఐటీసీ జీఎం–హెచ్ఆర్ శ్రీ శ్యామ్ కిరణ్, డీజీఎం శ్రీ చెంగల్ రావు, మిషన్ సునెహ్రా కల్ (ఎమ్ ఎస్ కే ) ప్రతినిధులు గీత ప్రవల్లిక, కుంతల్ సర్కార్, ఎన్‌జీఓ భాగస్వాములు, అటవీ రేంజ్ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ఐటీసీ మిషన్ సునెహ్రా కల్ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ఐటీసీ ప్రతినిధులు ప్రదర్శించారు. సామాజిక అటవీకరణ, సుస్థిర వ్యవసాయ పద్ధతులు, అటవీ, సామూహిక భూముల జీవ వైవిధ్య పరిరక్షణ, రైతుల జీవనోపాధి అభివృద్ధి, ప్రాథమిక విద్య, మహిళా సాధికారత, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, గ్రామీణ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ వంటి అంశాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి కిష్టా గౌడ్ మాట్లాడుతూ అటవీ వైవిధ్యీకరణ, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను కాపాడటం, పచ్చదనాన్ని పెంపొందించడం, వన్యప్రాణుల ఆవాసాలను రక్షించడం కోసం సమిష్టి కృషి అవసరమని ఆయన పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలలో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని ఆయన సూచించారు. అటవీ విభాగ అధికారి బాబు ఆర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగస్వామ్య సంస్థల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ఐటీసీ దాని భాగస్వామ్య సంస్థలు చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అటవీ సంరక్షణ, నీటి వనరుల పరిరక్షణ, సహజ వనరుల ఆధారిత జీవనోపాధులపై గ్రామీణ ప్రజల్లో అవగాహన పెంపొందించడం అవసరమని ఆయన తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ పట్ల ఐటీసీ చూపుతున్న నిబద్ధతను ప్రశంసించారు. జీవ వైవిధ్య పరిరక్షణ, మెరుగైన జీవనోపాధులు, గ్రామీణాభివృద్ధి సాధనలో ఐటీసీ, అటవీ శాఖ , స్థానిక సమాజాల మధ్య సమన్వయంతో కూడిన కృషి కొనసాగాలని వారు సూచించారు. జీవ వైవిధ్య పరిరక్షణ, పర్యావరణ సుస్థిరత, మెరుగైన జీవనోపాధులు సమగ్ర గ్రామీణాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.

## ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

• బడీడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించండి
• గ్రామ సర్పంచ్ లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి
• జక్కేపల్లి ఎస్సీ కాలనీలో బడిబాట ఇంటింటి ప్రచారం



**ప్రజానావ, పాలేరు:** ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తూ, పౌష్టికమైన ఆహారాన్ని అందిస్తుందని, బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కూసుమంచి మండలంలోని జక్కేపల్లి ఎస్సీ కాలనీలో గ్రామ సర్పంచ్ తంగెళ్ల లక్ష్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అనిత, ఉప సర్పంచ్ నాగరాణి, వార్డు సభ్యురాలు అశ్విని, గురువారం గ్రామంలో బడి బాటలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా, నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, విద్యార్థులకు ఉపయోగపడే ఉచిత కిట్టుతో ఉదయం పూట అల్పాహారం రాగి జావా, మధ్యాహ్నం పౌష్టికమైన ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను విద్యార్థులకు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు ఉపయోగించుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలి

• నల్లగొండ కలెక్టర్ చంద్రశేఖర్



**ప్రజానావ, నల్లగొండ:** విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని నల్లగొండ కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. నల్లగొండ పట్టణం బొట్టుగూడలోని కోమటిరెడ్డి ప్రతీక్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలను గురువారం ఆయన తనిఖీ చేశారు. తరగతి గదులు, డైనింగ్ హాల్, లైబ్రరీ, క్రీడా పరికరాలు, తదితర సౌకర్యాలు పరిశీలించారు. విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, టాయిలెట్స్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని చెప్పారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించేందుకు పాఠశాల పక్కన ఉన్న స్థలంలో తాత్కాలికంగా కిచెన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. తరగతి గదిలో ఏసీలు వినియోగించేటప్పుడు తలుపులు మూసి ఉంచాలని, పాఠశాలలో సౌకర్యాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. ఆవరణలో మొక్కలు మొక్కలు ఎండిపోకుండా చూడాలని, పాఠశాల ఆవరణలోకి వాహనాలు రాకుండా చూడాలన్నారు. కలెక్టర్ వెంట నల్లగొండ ఎంఈఓ అరుంధతి, పాఠశాల హెచ్ఎం, తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి



**ప్రజానావ, యాదాద్రి భువనగిరి:** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసి లబ్ధిదారులకు సకాలంలో నిధులు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత అమలు, ఉపాధి హామీ పథకం పనులు, సెర్ప్ కార్యక్రమాల పురోగతిపై ఆయన సమీక్షించారు. ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించని లబ్ధిదారుల స్థానంలో కొత్త అర్హులను గుర్తించాలని, ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులను నాణ్యతతో పూర్తి చేసి, గ్రామాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మహిళా సంఘాల అభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పీడీ హౌసింగ్ అలివేలు, పంచాయతీరాజ్ అధికారి దాసయ్య, అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీ నరసింహ స్వామి వారికి ఏకాదశి పూజలు శాస్త్రోక్తంగా జరిపారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవ మూర్తులను వివిధ పట్టువస్త్రాలు, బంగారు, వజ్ర వైఢూర్యాలతో దివ్య మనోహరంగా అలంకరించిన అర్చక స్వాములు ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. సుగంధ పరిమళ పుష్పాలతో లక్ష పుష్పార్చన చేపట్టారు. పాంచరాత్రాగమానుసారంగా చేశారు.
– ప్రజానావ, యాదగిరిగుట్ట

## డయేరియా, నులిపురుగుల నిర్మూలన, పల్స్ పోలియోపై అవగాహన కల్పించాలి

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే కృష్ణ




**ప్రజానావ, నాగర్ కర్నూల్:** జిల్లాలో ప్ర జలకు డయేరియా నులిపురుగుల నిర్మూలన పల్స్ పోలియో కార్యక్రమాలపై ముందస్తుగా అవగాహన కల్పించేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే కృష్ణ ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆశా నోడల్ అధికారులకు, సిబ్బందికి డయేరియా క్యాంపియన్ ఉధృత పల్స్ పోలియో కార్యక్రమం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం గురించి నిర్వహించాల్సిన కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు చిన్నారుల మరణాల్లో 17% మరణాలు డయేరియా వల్ల సంభవిస్తున్నాయని కావున క్షేత్రస్థాయి సిబ్బంది ఇంటింటికి వెళ్లి ముందస్తుగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలని చిన్నారులు డయేరియా బారిన పడినప్పుడు వారి స్థానం ఏ విధంగా తయారు చేసుకోవాలి, ఎంత మోతాదులో చిన్నారులకు ఇవ్వాలో చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 16 నుంచి జూలై 31 వరకు జిల్లా వ్యాప్తంగా డయేరియా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈనెల 28 29 30 తేదీలలో నిర్వహించనున్న ఉధృత పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కల పంపిణీ కొరకు ఏ విధంగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసుకోవాలి స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం తీసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు ఈనెల 28న బూతులలో పోలియో చుక్కలు అందిస్తారని 29, 30 తేదీలలో ఇంటింటికి వెళ్లి అప్పుడే పుట్టిన చిన్నారుల నుండి ఐదు సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కే రవికుమార్, డాక్టర్ ఆర్ సురేష్ బాబు, డిపిఓ రేనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ఆదర్శంగా పెద్దపల్లి జిల్లా

- అత్యంత పారదర్శకంగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- జిల్లా వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు



**ప్రజానావ,పెద్దపల్లి** : వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలులో పెద్దపెల్లి జిల్లా రాష్ట్రంలోనే ఆదర్శంగా ఉందని ప్రభుత్వ విప్ పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు పేర్కొన్నారు. బీ ఆర్ఎస్ , బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రైతులను రెచ్చగొట్టినప్పటికీ రైతుల వినకుండా ప్రభుత్వం పక్షాన్ని నిలిచారని తెలిపారు. గత ప్రభుత్వం కంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం మొక్కజొన్న కొనుగోలులో అత్యంత పారదర్శకంగా వ్యవహరించి రైతులకు ఎటువంటి నష్టం చేయకుండా ఆదుకున్నదని తెలిపారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందనడానికి ఈ కొనుగోళ్లే నిదర్శనమన్నారు. ఈ రబీ సీజన్లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 334 కొనుగోలు కేంద్రాల ద్వారా రికార్డు స్థాయిలో 4,29,921 మెట్రిక్ టన్ల వరి ధాన్యాన్ని విజయవంతంగా సేకరించామని, రైతులకు దాదాపు 1,018 కోట్ల 65 లక్షల రూపాయలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఎలాంటి ఆలస్యం లేకుండా చెల్లించామని స్పష్టం చేశారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి పెద్దపల్లి జిల్లాలో సుమారు 29వేల మెట్రిక్ టన్ల ధాన్యం అదనంగా సేకరించినట్లు వివరించిన ఆయన, మార్కెట్ యార్డుల ద్వారా సుమారు 25వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కూడా కొనుగోలు చేశామని తెలిపారు. అకాల వర్షాల వల్ల ధాన్యం తడిసినా, రంగు మారినా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని, రైతుల వద్ద చివరి గింజ వరకు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో రైతులు పండించిన ధాన్యాన్ని సురక్షితంగా నిల్వ ఉంచేందుకు పెద్దపల్లి నియోజకవర్గంలో 1.70 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలో గిడ్డంగుల సంస్థ ద్వారా 20వేల మెట్రిక్ టన్ల సామర్థ్యంతో గోదాము పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని, సింగిల్ విండో ఆధ్వర్యంలో మరో 14వేల మెట్రిక్ టన్నుల గోదాంకు భూమి కేటాయించామని చెప్పారు. రాబోయే రోజుల్లో ఓదెల మండలంలో 20వేల మెట్రిక్ టన్నులు, శ్రీరాంపూర్లో 2వేల మెట్రిక్ టన్నులు,పెద్దపల్లి మండలంలో 2వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంల నిర్మాణానికి టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఎటువంటి ప్రకృతి విపత్తులు వచ్చినా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని భద్రపరుచుకోవడానికి ఈ గోదాంలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో విపక్షాల తీరుపై ప్రభుత్వ విప్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై అనవసర విమర్శలు చేస్తూ రైతులను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు. పెద్దపల్లి నియోజకవర్గానికి కాళేశ్వరం ప్రాజెక్టు నీటి వల్ల పంటలు పండలేదని, గతంలో జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీల కాలంలో ప్రారంభమైన ఎస్ఆర్ఎస్పీ కెనాల్ నీటి ద్వారానే ఇక్కడి రైతులకు సాగునీరు అందిందని స్పష్టం చేస్తూ, కాళేశ్వరం ద్వారా ఏ ఊరికి నీళ్లొచ్చాయో సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల నిర్మాణంలో తీవ్ర లోపాలు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని, అందుకే బ్యారేజీలు కుంగిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదికల ఆధారంగా శాస్త్రీయంగా మేడిగడ్డ బ్యారేజ్ రిపేర్ పనులను చేపడుతోందని వివరించారు. ప్రాజెక్టులపై అవగాహనతో మాట్లాడాలని, సలహాలు ఇచ్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ని అసెంబ్లీకి రావాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ఆహ్వానించినా ప్రతిపక్షాలు ముందుకు రావడం లేదని విమర్శించారు. జిల్లాలో ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల ప్రక్రియను ఇంత పకడ్బందీగా విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్ కు, ఐకేపీ మహిళా సంఘాల ప్రతినిధులకు, వివిధ శాఖల అధికారులకు విప్ విజయరమణారావు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూర మల్లారెడ్డి, మాజీ జెడ్పిటిసి సారయ్య గౌడ్, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరం ముగింపు

- సర్టిఫికెట్లను ప్రదానం చేసిన జీఎం లలిత్ కుమార్



**ప్రజానావ,రామగుండం:** కరీంనగర్ హెచ్సీఏ, జిల్లా కేడిసిఏ ఆధ్వర్యంలోనిర్వహించిన సమ్మర్ క్రికెట్ క్యాంప్ గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగరేణి ఆర్ జి–1 ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. జిఎంతో పాటు ఆర్ జి–1 సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు అనిత, కేడిసిఏ ఉపాధ్యక్షు ఎన్.మురళీధర్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం లలిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు క్రమశిక్షణ, ఆరోగ్యం చాలా ముఖ్యం. స్పోర్ట్స్ ఆడడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉండటమే కాకుండా, మైండ్సెట్ కూడా చాలా చురుకుగా పనిచేస్తుంది. చదువుతో పాటు క్రీడలు కూడా జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. క్రికెట్ అంటే కేవలం బ్యాట్, బాల్ ఆట కాదు. ఇది టీమ్ వర్క్, సమయపాలన, గెలుపోటములను సమానంగా స్వీకరించడం నేర్పుతుంది. మైదానంలో చూపించే క్రమశిక్షణ జీవితంలో ప్రతి రంగంలోఉపయోగపడుతుంది. పెద్దలను గౌరవించడం, రూల్స్ పాటించడం, కష్టపడి సాధన చేయడం ఇవన్నీ క్రికెట్ ద్వారా పిల్లలు నేర్చుకుంటారని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న మెళకువలను వృధా చేయకుండా, ప్రతిరోజూ సాధన చేస్తూ ఇంకా ముందుకు వెళ్లాలని, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని పిల్లలకు సూచించారు. క్రికెట్లో రాణించాలంటే ఫిట్నెస్, డెడికేషన్, పట్టుదల చాలా అవసరం అన్నారు. అనంతరం జిఎం చేతుల మీదుగా క్యాంప్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాలను అందజేశారు. సర్టిఫికేట్ అందుకున్న చిన్నారుల ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. చివరగా ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన హెచ్సిఏ, కేడిసిఏ సభ్యులకు, కోచ్లకు, తల్లిదండ్రులకు జిఎం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో నిర్వాహకులు డి కిరణ్ కుమార్, శిక్షకులు సురేష్, శేఖర్, రవికుమార్, శ్రీనాథ్ క్రీడాకారులు, క్రీడాభిమానులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సింగరేణి రక్షణే లక్ష్యం

- సింగరేణి కార్మిక బాటలో టీఎన్టీయూసీ నాయకులు

Singareni news

**ప్రజానావ,రామగుండం:** సింగరేణిలో కార్మిక బాట కార్యక్రమంలో భాగంగా జీడికే 2 ఇంక్లైన్, ఆర్ జి 2 వకీల్ పల్లి గనిలో గురువారం టిఎన్టియుసి కార్మిక బాట పోస్టర్ ఆవిష్కరించారు. పెండింగ్ సమస్యల పరిష్కారం, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వకీల్ పల్లి గనిపై కార్మికులు వారి సమస్యలను టిఎన్టియుసి నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా గనిపై కార్మికులకు పనిచేసే స్థలాల్లో సరియైన పనిముట్లు డ్రిల్ రాడ్స్, డ్రిల్ బిట్లు, ట్రాక్ స్టేషన్ లైన్లు కొట్టుటకు కీలలు ఇవ్వడం లేదు. అండర్ గ్రౌండ్లో ఎస్డీ ఎల్స్ నడుస్తున్నందున అక్కడ పనిచేసే కార్మికులకు సరియైన ఫిల్టర్ వాటర్ అందడం లేదు. మినరల్ వాటర్ సరఫరా చేయాలని టిఎన్టియుసి నాయకులన్నారు. వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న వారికి ప్రమోషన్స్ కల్పించాలని, 190 మాస్టర్లు చేసిన బదిలీ వర్కర్లకు పర్మనెంట్ చేయాలని, అనారోగ్యంతో బాధపడుతూ మూడు సంవత్సరాల ముందు మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకుంటే ఇంతవరకు మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి మెడికల్ అన్ఫిట్ చేయాలని కార్మికులు యజమాన్యం దృష్టి కి తీసుకువెళ్లాలని తెలిపారు. పదవి విరమణ చేసిన కార్మికులకు రావలసిన టర్మినల్ బెనిఫిట్స్ అదే రోజు ఇవ్వాలని సిపిఎంఆర్ అధికారులకు రూ.25 లక్షలు చెల్లించడం జరుగుతుందని, రిటైర్డ్ అయి న కార్మికులకు మాత్రం భార్యాభర్తలకు కలిపి ఎనిమిది లక్షలు ఇస్తున్నారు. కాబట్టి రిటైర్డ్ కార్మికులకు కూడా అధికారుల మాదిరిగా రూ.25 లక్షలు ఇవ్వాలని టి ఎన్ టి యు సి డిమాండ్ చేస్తుందన్నారు. 11వ వేతన కాల పరిమితి ముగియనున్నందున 12వ వేతన ఒప్పందం వెంటనే అమలు చేయాలని, కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారం అవడం లేదని కార్మిక బాట కార్యక్రమంలో కార్మికులు టిఎన్టిసి నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై జిఎంలు, సీఅండ్ఎండి తక్షణమే సమస్యలను పరిష్కరించాలన్నారు. సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ప్రాతినిధ్య సంఘాలు కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని టిఎన్టిసినాయకులు తెలిపారు. సమస్యలనుపరిష్కరించకుంటే అన్ని జిఎం ఆఫీస్ లో ముందు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. కలిసొచ్చే కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాల ద్వారా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మకాయల ఏడు కొండలు, పెద్దపల్లి టిఎన్టియుసి అధ్యక్షులు దామోదర్ రెడ్డి, కోశాధికారి పెగడపల్లి రాజనర్సు, శ్రీనివాస్ ప్రచార కార్యదర్శి టిఎన్టియుసి, రాజ బాబు, స్వామి, కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఓపెన్కాస్ట్లో నిలిచిన బొగ్గు ఉత్పత్తి

- గనుల్లోకి భారీగా చేరిన వర్షపు నీరు
- 15 వేల టన్నుల రోజువారీ ఉత్పత్తికి అంతరాయం
- నీటి తొలగింపునకు సింగరేణి యాజమాన్యం చర్యలు

**ప్రజానావ, ఖమ్మం:** సత్తుపల్లి పరిసర ప్రాంతాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు జేవీఆర్ ఓపెన్కాస్ట్ బొగ్గు గనుల కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గనుల్లోకి భారీగా నీరు చేరడంతో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. గనుల ఉపరితలం నుంచి లోతట్టు ప్రాంతాల వరకు వర్షపు నీరు చేరడంతో బొగ్గు వెలికితీత ప్రాంతమంతా బురదమయంగా మారింది. దీంతో రవాణా మార్గాలు దెబ్బతిని, భారీ యంత్రాల కదలికలు నిలిచిపోయాయి. ఈ పరిస్థితుల కారణంగా రోజువారీగా ఉత్పత్తి చేయాల్సిన సుమారు 15 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి అంతరాయం ఏర్పడినట్లు అధికారులు తెలిపారు. అంతేకాకుండా, కొత్త బొగ్గు నిల్వలను వెలికితీసేందుకు ముందస్తుగా చేపట్టే ఓవర్బర్డెన్ (ఓబీ) తొలగింపు పనులు కూడా నిలిచిపోయాయి. భారీ ఎక్స్కవేటర్లు, డంపర్లు బురదలో ఇరుక్కుపోయే ప్రమాదం ఉండటంతో భద్రతా దృష్ట్యా యాజమాన్యం పనులను తాత్కాలికంగా నిలిపివేసింది. లారీల రాకపోకలు ఆగిపోవడంతో బొగ్గు రవాణాపైనా ప్రభావం పడింది. ప్రస్తుతం గనుల్లో నిల్వైన వర్షపు నీటిని భారీ మోటార్ల ద్వారా బయటకు పంపించే పనులను సింగరేణి అధికారులు ముమ్మరం చేశారు. నీటిని పూర్తిగా తొలగించి, మైనింగ్ ప్రాంతం సాధారణ స్థితికి చేరుకున్న తర్వాతే బొగ్గు ఉత్పత్తి కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

- ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్



**ప్రజానావ,మెట్పల్లి:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు. గురువారం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అనంతరం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెండున్నరేళ్ల తర్వాత ప్రారంభమైన నూతన ఆసుపత్రి భవనంలోని వసతులను పరిశీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతుల అభివృద్ధి, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రోగులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తాగునీరు, పారిశుధ్యం, అవసరమైన వైద్య పరికరాలు, ఇతర సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధికి అవసరమైన చర్యలకు తన పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వ ఆసుపత్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గోలివాడ గోదావరి నదిలో గుర్తుతెలియని మృతదేహం

**ప్రజానావ,అంతర్గాం:**గోలివాడ గోదావరిలో గురువారం గుర్తు తెలియని మగ మృతదేహం లభించిందని అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ బోయ వెంకటస్వామి తెలిపారు. గోలివాడ గ్రామ పంచాయతీలో శివారులోని గోదావరి నదిలో లభ్యమైన గుర్తు తెలియని మృతదేహం వయసు 40 నుండి 45 సంవత్సరాలు, ఒంటిపై నలుపు రంగు షార్ట్ దాని లోపల బ్రౌన్ కలర్ టీషర్టు, లేత ఆకుపచ్చ జీన్స్ ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. అతని పాయింట్ జేబులో ఒక ఇత్తడి వస్తువు లభ్యమైందన్నారు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్లయితే, అంతర్గాం పోలీస్ శాఖ అధికారులకు, అంతర్గాం పోలీస్ స్టేషన్ నంబర్ 8712656527 మొబైల్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని అంతర్గాం ఎస్ఐ తెలిపారు.

# అందుబాటులో ఉండాలి.. వైద్యం అందించాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
- సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్సీలో ఆకస్మిక తనిఖీ





**ప్రజానావ, సిరిసిల్ల** : వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)లో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

**జనగణన – 2027 మొదటి దశలో రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం**

జనగణన –2027 లో భాగంగా మొదటి దశ ప్రక్రియ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని, ఈ ప్రక్రియలో రాజన్న సిరిసిల్ల జిల్లా రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.జనగణన–2027లో భాగంగా నిర్వహించిన తొలి దశ గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం 2026 మే 11న ప్రారంభమై జూన్ 9న ముగిసిందని తెలిపారు. జిల్లాలో మొత్తం 12 మండలాలు, 2 మున్సిపాలిటీల్లో జనగణన ప్రక్రియ నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. 1,126 హౌస్ లిస్టింగ్ బ్లాకులు, 1,025 మంది ఎన్యూమరేటర్లు, 173 మంది సూపర్వైజర్లు పాల్గొని, జిల్లా వ్యాప్తంగా 2 లక్షలకు పైగా జనగణన గృహాలు లెక్కించారని అన్నారు. జనగణన మొదటి దశలో చేపట్టిన గృహ జాబితా, గృహాల లెక్కింపు కార్యక్రమం, 2027 ఫిబ్రవరిలో నిర్వహించనున్న జనాభా గణనకు ప్రాథమిక ఆధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే మొదటి దశ జనగణనలో భాగంగా వచ్చే నెలలో జిల్లా జనగణన హ్యాండ్బుక్ తయారీకి అవసరమైన రెవెన్యూ గ్రామాల వారీ మౌలిక సదుపాయాలు, సౌకర్యాలకు సంబంధించిన సమాచారాన్ని గ్రామ స్థాయి అధికారుల ద్వారా సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. జనగణన కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులో పూర్తి చేయడంలో సహకరించిన ఛార్జ్ అధికారులు, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# సమస్యల పరిష్కారానికే వార్డు సందర్శన




**ప్రజానావ, రామగుండం:** ఎమ్మెల్యే ఆదేశాలననుసరించి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా వార్డు సందర్శన కార్యక్రమం చేపట్టినట్లు రామగుండం మేయర్ మహంకాళి స్వామి అన్నారు. వార్డు సందర్శన లో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ 32 వ డివిజన్ భీముని పట్నం తదితర ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు), కమిషనర్ జె.అరుణ శ్రీ, స్థానిక కార్పొరేటర్ తోట మమతా కుమార్లతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సంధర్భంగా ఉపరితల కాలువల్లో పూడుకుపోయిన మట్టిని యంత్రాలు, మనుషుల సహాయంతో తొలగించి నీళ్ళు సాఫీ గా ప్రవహించేలా చేశారు. వీధిలోని రహదారికి అడ్డంగా పెరిగిన కొమ్మలు,పిచ్చి చెట్లు, తుమ్మలు, పొదలుతొలగించారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి పూడిక తొలగించక పేరుకు పోయిన నేపధ్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలోభాగంగా గత మూడు నెలల క్రితం ప్రారంభించిన సానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిరంతరాయంగా కొనసాగిస్తామని అన్నారు. డివిజన్ను అందంగా తీర్చి దిద్దాలని ఒక ప్రక్క ప్రయత్నం జరుగుతుంటే మరో ప్రక్క ప్రజలు రోడ్లు, కాలువల్లో చెత్త వేయడం సరికాదని అన్నారు. స్వచ్ఛ రామగుండంగా తీర్చిదిద్దుకునే ప్రక్రియలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. కమిషనర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రాధాన్యతా ప్రకారం కాలువల్లో పూడిక తీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,ఎ.ఇ లు తేజస్విని,మనోజ్,టి పి ఎస్ నవీన్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గోపు ఐలయ్య యాదవ్ సంతాప సభ



**ప్రజానావ, రామగుండం:** ఇటీవల కాలం చేసిన గోపు అయిలయ్యయాదవ్ సంతాప సభ శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్లో గురువారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో యాదవ కుల పెద్దలు, కుల బంధువులు, ప్రజలు అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేసి పెద్దాయన ఆత్మకు శాంతి కలగాలని, అయిలన్న కుటుంబానికి పలువురు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో శ్రీ కృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు మేకల శ్రీధర్ యాదవ్, గుంపుల ఓదెలు యాదవ్, బిఆర్ఎస్ కార్పొరేటర్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మేకల సమ్మయ్య యాదవ్, ఎంకే యాదవ్, గుండబోయినవెంకన్న యాదవ్, మేకల పెద్ద కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


## లక్ష్మీ పురంలో బడిబాట



**ప్రజానావ, రాజన్న సిరిసిల్ల :** పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని వేములవాడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిప్ప యాదగిరి కోరారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని లక్ష్మీపురంలో గురువారం నాడు బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు చిప్ప యాదగిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు ఉచితంగా విద్య, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం అందజేస్తున్నామని, నాణ్యతతో కూడిన విద్యను అందజేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉత్తీర్ణత శాతం అధికంగా ఉందని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా విద్యను అందజేస్తున్నామని ఆయన తెలిపారు.

# ఒకే ట్రాక్‌పై ఎదురెదురుగా రైళ్లు

- త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం
- భువనేశ్వర్ సమీపంలో ఉత్కంఠభరిత ఘటన
- సమయస్ఫూర్తితో స్పందించిన రైల్వే సిబ్బంది, లోకో పైలట్లు
- ఝూర్పడ వంతెన వద్ద కొద్దిదూరంలోనే నిలిపివేత



**భువనేశ్వర్ :** ఒడిశా రాజధాని భువనేశ్వర్ సమీపంలో గురువారం రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై ఎదురెదురుగా రావడంతో తీవ్ర కలకలం నెలకొంది. రైల్వే సిబ్బంది, లోకో పైలట్లు అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను రైలు ప్రమాదం త్రుటిలో తప్పింది. భువనేశ్వర్‌లోని అత్యంత రద్దీ ప్రాంతమైన ఝూర్పడ వంతెన సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈస్ట్ కోస్ట్ రైల్వే వెల్లడించిన ప్రాథమిక సమాచారం ప్రకారం, ఒక ఖాళీ రైలు భువనేశ్వర్ నుంచి మంచేశ్వర్ వైపు ప్రయాణిస్తుండగా, అదే సమయంలో మరో రైలు ఎదురు దిశ నుంచి అదే ట్రాక్‌పై వస్తోంది. ఝూర్పడ వంతెన సెక్షన్‌కు చేరుకున్న సమయంలో రెండు రైళ్లు ఒకే పట్టాలపై ఎదురెదురుగా వస్తున్న విషయం గుర్తించిన రైల్వే సిబ్బంది వెంటనే చర్యలు చేపట్టారు. లోకో పైలట్లకు సమాచారం అందించడంతో రెండు రైళ్లను సురక్షితంగా నిలిపివేశారు. రైళ్లు చాలా దగ్గర దూరానికి చేరుకోవడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యారు. అయితే ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనపై రైల్వే అధికారులు విచారణకు ఆదేశించారు. సిగ్నలింగ్ వ్యవస్థలో లోపమా, మానవ తప్పిదమా అనే కోణాల్లో దర్యాప్తు చేపట్టి పూర్తి వివరాలను వెల్లడించనున్నట్లు తెలిపారు.

# టీఎంసీ సంక్షోభం వేళ మమతకు ఊరట

- దీదీని ఎప్పటికీ వీడను'.. పుకార్లకు చెక్ పెట్టిన శతృఘ్న సిన్హా
- తిరుగుబాటు శిబిరంలో చేరబోనన్న బాబుల్ సుప్రియో.. కాంగ్రెస్‌లో విలీన వార్తలూ ఖండన



**కోల్‌కతా:** తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్న వేళ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి కీలక ఊరట లభించింది. తిరుగుబాటు ఎంపీల జాబితాలో తన పేరు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో టీఎంసీ సీనియర్ ఎంపీ శతృఘ్న సిన్హా ఆ వార్తలను స్పష్టంగా ఖండించారు. తాను మమతా బెనర్జీకి ఎప్పటికీ విధేయుడిగానే ఉంటానని, పార్టీని వీడే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. లోక్‌సభ స్పీకర్‌కు టీఎంసీ అసమ్మతి వర్గం సమర్పించిన లేఖపై సంతకం చేసిన ఎంపీల్లో శతృఘ్న సిన్హా కూడా ఉన్నారనే ప్రచారం ఇటీవల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ అత్యధిక కాలం ప్రధానిగా కొనసాగినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ చేసిన సోషల్ మీడియా పోస్టులో మమతా బెనర్జీని కూడా ట్యాగ్ చేయడంతో ఊహాగానాలు మరింత పెరిగాయి. అయితే ఈ ప్రచారాలన్నింటినీ గురువారం శతృఘ్న సిన్హా కొట్టిపారేశారు. ఎంపీ కాకోలీ ఘోష్ దస్తిదార్ నేతృత్వంలోని అసమ్మతి వర్గంలో తాను లేనని స్పష్టం చేశారు. రాజకీయంగా క్లిష్ట సమయంలో మమతా బెనర్జీ తనకు అండగా నిలిచారని, ఆమె అభ్యర్థన మేరకే అసన్సోల్ నుంచి ఎన్నికల్లో పోటీ చేశానని గుర్తుచేశారు. కష్టకాలంలో తాను కూడా మమతకు అండగా ఉంటానని, "దీదీని ఎప్పటికీ వీడను" అని స్పష్టం చేశారు. మరోవైపు టీఎంసీ ఎంపీ, గాయకుడు బాబుల్ సుప్రియో కూడా తాను పార్టీతోనే కొనసాగుతానని ప్రకటించారు. తిరుగుబాటు శిబిరంలో చేరే ఆలోచన లేదని, కష్టాల్లో ఉన్న పార్టీని విడిచిపెట్టడం సరైనది కాదని వ్యాఖ్యానించారు. అలాగే ఇతర ఏ రాజకీయ పార్టీలోనూ చేరబోనని స్పష్టం చేశారు.

### కాంగ్రెస్‌లో విలీన ప్రచారానికి చెక్

టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం కానుందన్న వార్తలను కాంగ్రెస్ పార్టీ ఖండించింది. ఈ ప్రచారంలో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశాల్లో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీతో పాటు ఇండియా కూటమి నేతలను కలిసిన మమతా బెనర్జీ మూడు రోజుల పర్యటన అనంతరం కోల్‌కతాకు తిరిగి వెళ్లారు. ఇదిలా ఉండగా, నకిలీ సంతకాల వివాదంపై పశ్చిమ బెంగాల్ సీఐడీ సమన్లు జారీ చేసిన నేపథ్యంలో టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. ఆయన కోల్‌కతాకు ఎప్పుడు చేరుకుంటారన్న దానిపై ఇంకా స్పష్టత లేదు.

### మాకు 20 మంది ఎంపీల మద్దతు'

తిరుగుబాటు వర్గానికి నాయకత్వం వహిస్తున్న ఎంపీ కాకోలీ ఘోష్ దస్తిదార్ తమకు 20 మంది టీఎంసీ ఎంపీల మద్దతు ఉందని పేర్కొన్నారు. అవసరమైతే ఎన్డీఏకు మద్దతు ఇస్తామని తెలిపారు. అయితే తిరుగుబాటు ఎమ్మెల్యే రీతాబ్రత బెనర్జీ వర్గంతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. టీఎంసీ అసలైన వర్గం ఏదో విషయాన్ని ఎన్నికల సంఘమే నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. బాలీవుడ్ నటుడు శతృఘ్న సిన్హా రాజకీయ జీవితాన్ని భారతీయ జనతా పార్టీ (బీజేపీ)తో ప్రారంభించారు. కేంద్ర మంత్రిగా, సీనియర్ బీజే పీ నేతగా దశాబ్దాల పాటు సేవలందించిన ఆయన అనంతరం సైద్ధాంతిక విభేదాలతో పార్టీని వీడారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పాట్నా సాహిబ్ నుంచి పోటీ చేసి ఓటమి పాల య్యారు. 2022లో మమతా బెనర్జీ సమక్షంలో టీఎంసీలో చేరిన ఆయన, అనంతరం జరిగిన అసన్సోల్ ఉపఎన్నికలో విజయం సాధించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా టీఎంసీ అభ్యర్థిగా గెలిచి అసన్సోల్ స్థానాన్ని నిలబెట్టుకున్నారు.

# 4వేల ఈవీఎంలు దగ్ధం

- కోల్‌కతాలోని ప్రభుత్వ భవనంలో భారీ అగ్నిప్రమాదం
- ఘటన వెనుక కుట్ర కోణంపై విచారణ
- ఫోరెన్సిక్ నివేదిక కోసం ఎదురుచూస్తున్న అధికారులు





**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని ఓ ప్రభుత్వ భవనంలో సంభవించిన భారీ అగ్నిప్రమాదంలో దాదాపు 4 వేల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవీఎంలు) దగ్ధమైనట్లు రాష్ట్ర మంత్రి కౌశిక్ చౌధురీ వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, ప్రమాదం వెనుక కుట్ర కోణం ఉందా అనే అంశంపైనా విచారణ కొనసాగుతోంది. అలీపుర్ ప్రాంతంలోని తొమ్మిది అంతస్తుల ప్రభుత్వ భవనంలో బుధవారం మంటలు చెలరేగాయి. ఈ భవనంలో పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలతో పాటు దక్షిణ 24 పరగణాల జిల్లా పరిషత్ కార్యాలయం కూడా ఉంది. మంటలు తీవ్రంగా వ్యాపించడంతో వాటిని పూర్తిగా అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బందికి 24 గం టలకు పైగా సమయం పట్టింది. ఘటనాస్థలాన్ని పరిశీలించిన అనంతరం మంత్రి కౌశిక్ చౌధురీ మాట్లాడుతూ, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 10 నియోజకవర్గాల్లో ఉపయోగించిన సుమారు 4 వేల ఈవీఎంలు అగ్నిప్రమాదంలో కాలిపోయాయని తెలిపారు. భవనంలోని రెండో, మూడో అంతస్తుల్లో మొదలైన మంటలు మధ్య అంతస్తులకు పెద్దగా ప్రభావం చూపకుండా ఎగువ అంతస్తులకు ఎలా వ్యాపించాయనే అంశం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇది సాధారణ అగ్నిప్రమాదమా లేదా ఏదైనా కుట్ర జరిగిందా అనే విషయాన్ని అన్ని కోణాల్లో పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

### కుట్రకోణాన్ని కొట్టిపారేయలేం

దక్షిణ 24 పరగణాల జిల్లా యంత్రాంగం ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటన వెనుక కుట్ర కోణాన్ని కొట్టిపారేయలేమని కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ వ్యాఖ్యానించారు. అయితే ఫోరెన్సిక్ పరీక్షలు, శాస్త్రీయ ఆధారాల ఆధారంగానే తుది నిర్ధారణకు వస్తామని దర్యాప్తు అధికారులు స్పష్టం చేశారు. అగ్నిప్రమాదం కారణంగా భవనంలో ఉన్న ప్రభుత్వ రికార్డులు, మౌలిక సదుపాయాలు, భద్రతా వ్యవస్థలకు జరిగిన నష్టాన్ని కూడా అధికారులు అంచనా వేస్తున్నారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత ప్రమాదానికి గల అసలు కారణాలపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఒమన్ నౌక దాడిలో విశాఖ మెరైన్ ఇంజినీర్ మృతి

- వివాహ వార్షికోత్సవానికి ముందే భార్య, ఇద్దరు కుమారులకు తీరని లోటు



**ఢిల్లీ:** ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయిన ముగ్గురు భారతీయుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ మెరైన్ ఇంజినీర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. మృతుల్లో విశాఖపట్నానికి చెందిన సురేష్ పట్నాల (44) ఉన్నారని ఆయన కుటుంబ సభ్యులు, ఢిల్లీలోని ఆంధ్రా భవన్ అధికారులు వెల్లడించారు. సముద్ర రవాణా రంగంలో మెరైన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న సురేష్ పట్నాల ఐదు నెలలుగా విధుల్లో ఉన్నారు. విధుల కాలం ముగియడంతో త్వరలోనే స్వస్థలానికి తిరిగి వచ్చేందుకు సిద్ధమయ్యారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇందుకు అవసరమైన అనుమతులు పొందినట్లు పేర్కొన్నా రు. అయితే ఇంటికి చేరుకునే సమయానికి ముందే జరిగిన ఈ విషాదం కుటుంబాన్ని శోక సంద్రంలో ముంచేసింది. సురేష్‌కు భార్య భార్గ వి, 13, 10 ఏళ్ల వయసున్న ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ నెల 24న వారి 15వ వివాహ వార్షికోత్సవం జరగాల్సి ఉండగా, అంతలోనే భర్తను కోల్పోవడం తట్టుకోలేక భార్గవి కన్నీరుమున్నీరయ్యారు.

# సుప్రీంకోర్టుకు మీనాక్షి

- నామినేషన్ తరస్కరణ వ్యవహారంలో అతున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిసిచన కాంగ్రెస్ నేత
- నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం



**న్యూఢిల్లీ :** మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు. కానీ రాజ్యసభ ఎన్నిక ప్రక్రియ ముగిసిన తర్వాతే ఎలక్షన్ పిటీషన్ నమోదు చేయాలని మీనాక్షికి సుప్రీంకోర్టు చెప్పినట్లు తెలుస్తోంది. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌తో డిన ధర్మాసనం ఈ సు విచారణకు ఆమోదించింది. మధ్యప్రదేశ్‌లో మూడు రాజ్యసభ సీట్ల కోసం జూన్ 18వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. అయితే మంగళవారం అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ అరవింద్ శర్మ అకస్మాత్తుగా మీనాక్షీ నటరాజన్ పిటీషన్‌ను తిరస్కరించారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి జలక్ తగిలింది. మీనాక్షి అసంపూర్ణంగా డాక్యుమెంట్లు సమర్పించినట్లు అరవింద్ శర్మ తన ఆదేశాల్లో పేర్కొన్నారు. తనపై కోర్టు సు ఉన్న విషయాన్ని ఆమె ఫామ్ 26లో పొందుపరచలేదని ఆర్వో తెలిపారు.2025 అక్టోబర్‌లో హైదరాబాద్ కోర్టుకు నోటీసుకు నటరాజన్ స్పందించారని, కానీ ఫామ్ 26లో ఈ విషయాన్ని చెప్పలేదని రిటర్నింగ్ ఆఫీసర్ తెలిపారు. తెలంగాణలో మీనాక్షీ పైసు నమోదైందని బీజేపీ అభ్యర్థి మహేశ్ వత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. జూన్ 8వ తేదీన నామినేషన్ ఫైలింగ్‌కు చివరి తేదీ. మంగళవారం రోజున ఆ పేపర్లను స్క్రూట్నీ చేశారు. దీంతో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నాటరాజన్ తన నామినేషన్‌ను తిరస్కరించినందుకు సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె కోర్టును కోరారు. శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ జరపనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. రాజ్యసభ ఎన్నికలు జూన్ 18న జరగనున్నాయి. ఈ నేపథ్యంలో మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ జూన్ 9వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. మీనాక్షి నటరాజన్ ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) నుంచి తెలంగాణ ఇన్‌ఛార్జీగా ఉన్నారు.

# ఇరాన్‌పై దాడుల నిర్ణయం వెనక్కి!

- ట్రంప్ కీలక ప్రకటన
- శాంతి చర్చల్లో పురోగతి.. వైమానిక దాడులు నిలిపివేసిన అమెరికా
- ఒప్పందానికి పలు దేశాల ఆమోదం.. దిగ్బంధనం మాత్రం కొనసాగుతుందన్న ట్రంప్



**వాషింగ్టన్ డీసీ:** ఇరాన్‌పై భారీ వైమానిక దాడులు చేపడతామని హెచ్చరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై ప్రణాళికాబద్ధంగా చేపట్టాల్సిన బాంబు దాడులను తాత్కాలికంగా విరమించుకున్నట్లు ప్రకటించారు. టెహ్రాన్‌తో జరుగుతున్న శాంతి చర్చలు కీలక దశకు చేరుకోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఇరాన్ నాయకత్వం చర్చలకు సానుకూలంగా స్పందించిందని, దౌత్యపరమైన పరిష్కారం దిశగా పురోగతి కనిపిస్తోందని ట్రంప్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే షెడ్యూల్ చేసిన వైమానిక దాడులను నిలిపివేసినట్లు పేర్కొన్నారు. ఇరాన్‌తో కుదరనున్న ఒప్పందానికి సంబంధించిన ప్రధాన అంశాలకు అమెరికాతో పాటు ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఖతార్, తుర్కియే, పాకిస్థాన్, బహ్రెయిన్, కువైట్, జోర్డాన్, ఈజిప్ట్ వంటి దేశాలు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపినట్లు ట్రంప్ వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో కీలకంగా మారిన ఈ ఒప్పందానికి సంబంధించిన సమావేశం ఎక్కడ, ఎప్పుడు నిర్వహించనున్నారనే విషయాలను త్వరలో ప్రకటిస్తానని ఆయన తెలిపారు. అయితే శాంతి చర్చల్లో పురోగతి కనిపిస్తున్నప్పటికీ, తుది ఒప్పందం కుదిరే వరకు ఇరాన్‌కు సంబంధించిన సముద్ర దిగ్బంధన చర్యలు కొనసాగుతాయని ట్రంప్ స్పష్టం చేశారు. దౌత్య చర్చలు సానుకూల దిశగా సాగుతున్న నేపథ్యంలో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# టీఎంసీలో ముదురుతున్న విభేదాలు

- మాతో ఉంటారా.. అభిషేక్‌తో ఉంటారా?.. మమతకు కల్యాణ్ బెనర్జీ సవాల్
- రాజీనామాలతో తగ్గుతున్న ఎంపీల బలం
- 'దీదీ వెంటే'నన్న శత్రుఘ్న సిన్హా




**ఢిల్లీ:** తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అంతర్గత విభేదాలు రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం పార్టీలో నెలకొన్న అసంతృప్తి బహిర్గతమవుతుండగా, ముఖ్యంగా అభిషేక్ బెనర్జీ వ్యవహారశైలిపై సీనియర్ నేతల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ నాయకత్వంపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. టీఎంసీ సీనియర్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ తాజాగా అభిషేక్ బెనర్జీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సంతకాల ఫోర్జరీ కేసులో చివరి నిమిషంలో తనను న్యాయవాదిగా తప్పించి అవమానించారని ఆరోపించారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీకి పరోక్షంగా అల్టిమేటం జారీ చేస్తూ, "మీరు మా వెంట ఉంటారా.. లేక అభిషేక్ వెంట నిలుస్తారా?" అని ప్రశ్నించారు. "నేను ఇప్పటికీ మమతాదీదీ పక్షాన్నే ఉన్నాను. అయితే ఆమె ఎవరిని సమర్థిస్తున్నారో స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది" అని కల్యాణ్ బెనర్జీ వ్యాఖ్యానించారు. సీనియర్ నేతలకు గౌరవం ఇవ్వని అభిషేక్ బెనర్జీ వైఖరే పార్టీకి నష్టం కలిగిస్తోందని, అధికార అహంకారంతో వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు.

### మరో ఎంపీ రాజీనామా

ఇదిలా ఉండగా, టీఎంసీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు ప్రకాశ్ బరైక్ తన సభ్యత్వానికి రాజీనామా చేశారు. వారం రోజుల వ్యవధిలో రాజీనామా చేసిన మూడో టీఎంసీ ఎంపీ ఆయనే కావడం గమనార్హం. దీంతో రాజ్యసభలో టీఎంసీ బలం మరింత తగ్గింది.

### దీదీకి అండగా ఉంటా

మరోవైపు, టీఎంసీ అసమ్మతి ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు సమర్పించిన లేఖలో తన సంతకం ఉందన్న ప్రచారాన్ని ఎంపీ శత్రుఘ్న సిన్హా ఖండించారు. తాను తిరుగుబాటు వర్గంలో లేనని స్పష్టం చేశారు. "నా గురించి అనేక ఊహాగానాలు ప్రచారం చేస్తున్నారు. నేను అసమ్మతి గ్రూప్‌లో ఉన్నానన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. రాజకీయంగా క్లిష్ట సమయంలో మమతా బెనర్జీ నాకు అండగా నిలిచారు. ఇప్పుడు ఆమెకు అవసరమైన సమయంలో నేను కూడా ఆమె వెంటే ఉంటాను" అని శత్రుఘ్న సిన్హా స్పష్టం చేశారు. పార్టీలో అసమ్మతి స్వరాలు పెరుగుతున్నప్పటికీ, మమతా బెనర్జీకి మద్దతుగా కొందరు కీలక నేతలు నిలవడం టీఎంసీ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీస్తోంది.

# భారత నావికుల భద్రతపై కేంద్రం ఆందోళన

**ఢిల్లీ :** ఒమన్ తీరానికి సమీపంలో భారతీయ సిబ్బంది ఉన్న వాణిజ్య నౌకలపై వరుసగా జరిగిన దాడుల నేపథ్యంలో భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వారం రోజుల వ్యవధిలో మూడు నౌకలు దాడులకు గురికావడంతో పాటు, ఒక ఘటనలో ముగ్గురు భారతీయులు ప్రాణాలు కోల్పోవడం కలవరపెడుతోందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఈ ఘటనలపై అమెరికా దౌత్యాధికారులకు అధికారికంగా నిరసన తెలియజేసినట్లు వెల్లడించింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ మీడియాతో మాట్లాడుతూ, పశ్చిమాసియాలో భారత నావికులను ప్రభావితం చేస్తున్న పరిణామాలను భారత్ అత్యంత గంభీరంగా పరిగణిస్తోందన్నారు. ఒమన్ తీరంలో ఇటీవల జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన ఆయన, ఈ ప్రాంతంలో కొనసాగుతున్న దాడులు వెంటనే ఆగాలని పిలుపునిచ్చారు. "పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. నౌకలపై దాడులు ఆందోళనకరంగా మారాయి. హింసకు బదులుగా చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాల ద్వారా శాంతి స్థాపనకు అన్ని పక్షాలు కృషి చేయాలి" అని జయస్వాల్ పేర్కొన్నారు.

# టీఎంసీ విలీన ప్రచారానికి కాంగ్రెస్ ఫుల్‌స్టాప్

- మమత పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కాదు'.. స్పష్టంచేసిన కేసీ వేణుగోపాల్
- బీజేపీపై కాంగ్రెస్ ఆగ్రహం.. దేశవ్యాప్త ఆందోళనలకు సిద్ధం



**ఢిల్లీ:** టీఎంసీ కాంగ్రెస్‌లో విలీనం కానుందంటూ ఇటీవల రాజకీయ వర్గాల్లో జోరుగా సాగిన ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ చెక్ పెట్టింది. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కాంగ్రెస్‌లో విలీనం కానుందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు. 'ఇండియా' కూటమిని మరింత బలోపేతం చేయడంపైనే తమ చర్చలు జరిగాయని, విలీనం అంశం ఎక్కడా ప్రస్తావనకు రాలేదని తెలిపారు.

### బీజేపీపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ రాజ్యసభ అభ్యర్థి మీనాక్షీ నటరాజన్ నామినేషన్ తిరస్కరణను కేసీ వేణుగోపాల్ తీవ్రంగా ఖండించారు. బీజేపీ మద్దతు ఉన్న అభ్యర్థి నామినేషన్‌ను అంగీకరించి, కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆరోపించారు. ఈ అంశంపై రాజకీయంగానే కాకుండా న్యాయపరంగానూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇతర పార్టీల ఎంపీలతో రాజీనామాలు చేయించి బీజేపీలో చేర్చుకోవడం 'సీటు చోరీ'తో సమానమని ఆయన విమర్శించారు. దేశ ఆర్థిక పరిస్థితి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, పరీక్షల నిర్వహణలో తలెత్తుతున్న సమస్యలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

### దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపు

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో విస్తృత ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కాంగ్రెస్ ప్రకటించింది. జూన్ నెలాఖరు నుంచి ప్రారంభమయ్యే ఈ నిరసనలు రెండు నుంచి మూడు నెలలపాటు కొనసాగనున్నట్లు కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్ మాట్లాడుతూ, "ఓటు చోరీ, సీటు చోరీ అనే డబుల్ ఇంజిన్ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారుతున్నాయి" అని విమర్శించారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీతో పాటు ఇతర కీలక నేతలు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇన్‌ఛార్జిలతో సమావేశమయ్యారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ వ్యూహాలు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్లు సమాచారం. రాజకీయ పోరాటంతో పాటు రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయ పరిరక్షణ కూడా కాంగ్రెస్ బాధ్యతేనని పార్టీ అగ్రనేతలు స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

# జాక్వెలిన్ పిటిషన్‌పై కీలక మలుపు

- రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసు విచారణ నుంచి తప్పుకున్న సుప్రీంకోర్టు న్యాయమూర్తి
- పారదర్శకత కోసమే నిర్ణయం



**ఢిల్లీ:** ఆర్థిక మోసగాడు సుకేశ్ చంద్రశేఖర్‌కు సంబంధించిన రూ.200 కోట్ల మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నటి జాక్వెలిన్ ఫెర్నాండేజ్ దాఖలు చేసిన పిటిషన్ విచారణ నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా వైదొలిగారు. పారదర్శకతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఇటీవల ఈ కేసులో జాక్వెలిన్ ఫెర్నాండేజ్‌పై అభియోగాలు మోపాలని ఢిల్లీ ట్రయల్ కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి ఆదేశాలు జారీ చేసింది. ఆ ఆదేశాలను సవాలు చేస్తూ ఆమె సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ కేసుకు సంబంధించిన ప్రభుత్వ న్యాయ బృందంలో జస్టిస్ మిశ్రా కుమారుడు సభ్యుడిగా ఉండటంతో, ఎలాంటి ప్రయోజనాల సంఘర్షణకు తావులేకుండా విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు న్యాయమూర్తి ప్రకటించారు. దీంతో జాక్వెలిన్ పిటిషన్‌ను మరో ధర్మాసనం విచారించనుంది.

## అండర్-19 జట్టులో ద్రవిడ్ కుమారుడు అన్వయ్

- శ్రీలంక పర్యటనకు భారత జట్టు ప్రకటన
- హైదరాబాద్ యువ క్రికెటర్ యశ్వీర్ గౌడ్‌కూ..



**ముంబై:** భారత క్రికెట్ దిగ్గజం రాహుల్ ద్రవిడ్ కుమారుడు అన్వయ్ ద్రవిడ్‌కు భారత అండర్-19 జట్టులో చోటు లభించింది. శ్రీలంక పర్యటన కోసం గురువారం భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ప్రకటించిన అండర్-19 వన్డే జట్టులో అన్వయ్ ఎంపికయ్యాడు. జులై 4 నుంచి 23 వరకు శ్రీలంకలో పర్యటించనున్న భారత అండర్-19 జట్టు మూడు వన్డేలు, రెండు మల్టీడే మ్యాచ్‌లు ఆడనుంది. ఈ పర్యటన యువ ఆటగాళ్ల ప్రతిభను నిరూపించుకునేందుకు కీలక వేదికగా నిలవనుంది. ఇక హైదరాబాద్‌కు చెందిన ఆటగాడు యశ్వీర్ గౌడ్‌కు కూడా జట్టులో స్థానం దక్కింది. ఇటీవల జరిగిన టీజీ20 లీగ్ వేలంలో యశ్వీర్‌ను 'హైద రాబాద్ ఈ ఛాంపియన్స్' జట్టు సొంతం చేసుకోవడం విశేషం. అండర్-19 వన్డే, మల్టీడే జట్లకు యశ్వర్ధన్ సింగ్ చౌహాన్‌ను కెప్టెన్‌గా ఎంపిక చేశారు. శ్రీలంక పర్యటనలో మెరుగైన ప్రదర్శనతో భవిష్యత్ భారత జట్టుకు తమ అర్హతను నిరూపించుకోవాలని యువ క్రికెటర్లు లక్ష్యంగా పెట్టుకున్నారు.

# అఫ్గాన్‌తో తొలి వన్డేకు టీమిండియా రెడీ

- కోహ్లీ, హార్దిక్ గైర్హాజరీతో తుది జట్టుపై ఆసక్తి
- నితీష్ కుమార్ రెడ్డికి మరో అవకాశం?
- రేపటి నుంచి మూడు వన్డేల సిరీస్



**ధర్మశాల:** అఫ్గానిస్థాన్‌తో ఏకైక టెస్టు మ్యాచ్‌లో విజయం సాధించిన భారత జట్టు ఇప్పుడు మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమైంది. ధర్మశాల వేదికగా శనివారం జరిగే తొలి వన్డేతో సిరీస్ ప్రారంభం కానుంది. అయితే సిరీస్ ఆరంభానికి ముందే సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ, స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయాల కారణంగా దూరం కావడం టీమిండియాకు ఎదురుదెబ్బగా మారింది. 2027 వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని ఈ సిరీస్‌ను భారత జట్టు కీలకంగా భావిస్తోంది. కోహ్లీ, హార్దిక్ లేకపోవడంతో తుది జట్టు కూర్పుపై ఆసక్తి నెలకొంది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి రోహిత్ శర్మ ఓపెనింగ్‌లో బరిలోకి దిగనున్నాడు. ఐపీఎల్ సందర్భంగా గాయపడిన రోహిత్ పూర్తిగా కోలుకుని ఫిట్‌నెస్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. టెస్టులో సెంచరీతో మెరిసిన గిల్ అదే ఫామ్‌ను కొనసాగించాలని భావిస్తున్నాడు. మిడిల్ ఆర్డర్‌లో ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ కీలక బాధ్యతలు చేపట్టనున్నారు. కోహ్లీ స్థానాన్ని ఇషాన్ కిషన్ భర్తీ చేయనున్నట్లు తెలుస్తుండగా, శ్రేయస్ నాలుగో స్థానంలో, వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ ఐదో స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశముంది. హార్దిక్ పాండ్యా గైర్హాజరీతో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డికి మరోసారి అవకాశం దక్కనుంది. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి అతను ఆల్‌రౌండర్ పాత్ర పోషించనున్నాడు. బౌలింగ్ విభాగంలో అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ పేస్ బాధ్యతలు నిర్వర్తించగా, కుల్దీప్ యాదవ్ ప్రధాన స్పిన్నర్‌గా బరిలోకి దిగనున్నాడు. మూడో పేసర్‌గా యువ ఆటగాడు ప్రిన్స్ యాదవ్ అరంగేట్రం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### జైస్వాల్‌కు చోటు డౌటే

మరోవైపు విరాట్ కోహ్లీ స్థానంలో జట్టులోకి వచ్చిన యశస్వి జైస్వాల్‌కు తొలి వన్డేలో చోటు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. తుది జట్టులో ఇషాన్ కిషన్‌కు ప్రాధాన్యం లభించనున్న నేపథ్యంలో జైస్వాల్ బెంచ్‌కే పరిమితమయ్యే అవకాశం ఉంది.

**భారత జట్టు (అంచనా):** శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, నితీష్ కుమార్ రెడ్డి, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, కుల్దీప్ యాదవ్.





# భారత్-ఏ జట్టుకు షాక్

- డీఎల్‌ఎస్ పద్ధతిన అఫ్గాన్-ఏ విజయం
- ప్రభ్‌సిమ్రన్, రుతురాజ్, తిలక్‌వర్మ అర్ధసెంచరీలు వృథా



**దంబుల్లా:** ముక్కోణపు వన్డే సిరీస్‌లో భారత్-ఏ జట్టుకు అఫ్గానిస్థాన్-ఏ షాక్ ఇచ్చింది. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో డక్‌వర్త్-లూయిస్-స్టెర్న్ (డీఎల్‌ఎస్) విధానం ప్రకారం అఫ్గానిస్థాన్-ఏ జట్టు 4 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన భారత్-ఏ జట్టు నిర్ణీత 49 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 349 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ 84 పరుగులతో రాణించగా, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ 66, తిలక్ వర్మ 66 పరుగులతో అర్ధసెంచరీలు సాధించారు. యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ 44 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అఫ్గానిస్థాన్-ఏ బౌలర్లలో అబ్దుల్లా ఐదు వికెట్లు తీసి భారత్‌ను భారీ స్కోరుకే పరిమితం చేయడంలో కీలక పాత్ర పోషించాడు. సాఫి మూడు వికెట్లు, ఇమ్రాన్ ఒక వికెట్ పడగొట్టారు.

### పోరాడిన ఇమ్రాన్, బహీర్ షా

వర్షం కారణంగా అఫ్గానిస్థాన్-ఏ ఇన్నింగ్స్‌ను 38 ఓవర్లకు కుదిస్తూ 294 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఛేదనలో అఫ్గానిస్థాన్-ఏ జట్టు దూకుడుగా ఆడి 25.5 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసింది. ఇమ్రాన్ 75 పరుగులతో అజేయంగా నిలవగా, బహీర్ షా 51, హసన్ 34 పరుగులు చేశారు.


భారత్-ఏ బౌలర్లలో అర్షద్ ఖాన్, అనుకుల్ రాయ్ చెరో వికెట్ తీశారు. అయితే మరోసారి వర్షం అంతరాయం కలిగించ డంతో మ్యాచ్‌ను నిలిపివేయాల్సి వచ్చింది. ఆ సమయంలో డీఎల్‌ఎస్ (డక్‌వర్త్ లూయిస్) లెక్కల ప్రకారం అఫ్గాని స్థాన్-ఏ జట్టు నాలుగు పరుగుల ఆధిక్యంలో ఉండడంతో విజేతగా ప్రకటించారు. భారత్-ఏ తరఫున ప్రభ్‌సిమ్రన్, రుతురాజ్, తిలక్‌వర్మ చేసిన అర్ధసెంచరీలు జట్టుకు విజయాన్ని అందించలేక పోయాయి.


బర్మింగ్‌హామ్‌లో టీమిండియా మహిళా క్రికెట్ జట్టు

# పాక్‌తో పోరుకు సిద్ధం

- విజయంతోనే టోర్నీని ఆరంభిస్తాం
- వార్మప్ మ్యాచ్‌లో ఓటమి నుంచి పాఠాలు నేర్చుకున్నాం
- టీమిండియా మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్

**లండన్:** మహిళల టీ20 ప్రపంచకప్ ఆరంభానికి మరో రోజు మాత్రమే మిగిలి ఉండటంతో టోర్నీపై ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. తొలి మ్యాచ్‌లోనే చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో తలపడనున్న భారత జట్టు పూర్తి ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ మీడియాతో మాట్లాడుతూ జట్టు సన్నాహకాలు, వార్మప్ మ్యాచ్‌ల అనుభవాలు, పాకిస్థాన్‌తో మ్యాచ్‌పై తన అభిప్రాయాలను పంచుకుంది. ఇటీవల ముగిసిన వార్మప్ మ్యాచ్‌లలో భారత్ రెండు మ్యాచ్‌లు ఆడగా ఒకదాంట్లో విజయం సాధించి, మరో దాంట్లో ఇంగ్లాండ్ చేతిలో స్వల్ప తేడాతో ఓటమి చవిచూసింది. ఆ పరాజయంపై స్పందించిన హర్మన్‌ప్రీత్, జట్టు విజయానికి దగ్గరగా వచ్చినప్పటికీ కీలక సమయంలో భాగస్వామ్యాలను నెలకొల్పడంలో విఫలమవడం మూలంగానే ఓటమి ఎదురైందని పేర్కొంది.



### రీచా ఆకట్టుకుంది

ఇంగ్లాండ్‌పై గెలిచే అవకాశాలు మాకు బాగానే ఉన్నాయి. రిచా ఘోష్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. అయితే కీలక దశలో భాగస్వామ్యాలను నిర్మించలేకపోయాం. అదే మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసింది. రిచా తన ప్రదర్శనతో ప్రత్యేకంగా ఆకట్టుకుంది. వార్మప్ మ్యాచ్‌ల ద్వారా ప్రతి ఆటగాడికి అవకాశం కల్పించేందుకు ప్రయత్నించాం. అలాగే టోర్నీకి ముందు ఇక్కడి పరిస్థితులను అర్థం చేసుకునే అవకాశం కూడా లభించింది అని ఆమె తెలిపింది. ఈ నెల 14న జరగనున్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై హర్మన్ ఉత్సాహంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ పోరుకు భారీ స్పందన లభిస్తుందని ఆమె అభిప్రాయ పడింది.

### అందరి దృష్టి ఈ మ్యాచ్‌పైనే..

"తొలి మ్యాచ్‌లోనే పాకిస్థాన్‌ను ఎదుర్కొనబోతున్నాం. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల దృష్టి ఈ మ్యాచ్‌పైనే ఉంటుంది. బర్మింగ్‌హామ్ మైదానానికి కూడా పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు తరలివస్తారని భావిస్తున్నాం. అభిమానుల సందడితో స్టేడియం హోరెత్తిపోతుంది. మేము కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నాం. నిర్భయంగా ఆడి, దూకుడు ప్రదర్శిస్తూ విజయంతో టోర్నీని ఆరంభించాలనుకుంటున్నాం" అని హర్మన్‌ప్రీత్ స్పష్టం చేసింది. కాగా, మహిళల టీ20 ప్రపంచకప్ చరిత్రలో భారత జట్టు ఇప్పటివరకు ఒక్కసారి కూడా టైటిల్‌ను ముద్దాడలేదు. 2020లో ఫైనల్‌కు చేరుకున్నప్పటికీ ట్రోఫీని అందుకోలేకపోయింది. ఈసారి ఆ నిరీక్షణకు తెరదించి తొలి ప్రపంచకప్ కిరీటాన్ని సొంతం చేసుకోవాలనే లక్ష్యంతో టీమ్ ఇండియా బరిలోకి దిగుతోంది.



## ఎక్స్‌బాక్స్‌లో మరోసారి ఉద్యోగాల కోత?

- ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత లేఆఫ్‌లకు రంగం సిద్ధం




**న్యూఢిల్లీ:** టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు చెందిన గేమింగ్ విభాగం ఎక్స్‌బాక్స్‌లో మరోసారి ఉద్యోగాల కోతలు ఉండొచ్చన్న వార్తలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. వ్యాపార పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోవడం, సంస్థాగత మార్పుల అవసరం నేపథ్యంలో రానున్న రోజుల్లో లేఆఫ్‌లు ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. కంపెనీ అంతర్గతంగా ఉద్యోగులకు పంపిన మెమోలో గత ఐదేళ్లలో కంటెంట్, ప్లాట్‌ఫామ్ అభి వృద్ధిపై సుమారు 20బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టినప్పటికీ, అందుకు అనుగుణంగా ఆదాయం పెరగలేదని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో వ్యాపార కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా మార్చేందుకు పునర్వ్యవస్థీకరణ చర్యలు చేపట్టాలని యాజమాన్యం భావిస్తున్నట్లు సమాచారం. వచ్చే జూన్ 30తో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, ఆ తర్వాత ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశముందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. అయితే ఎంతమంది ఉద్యోగులపై ప్రభావం పడనుందనే విషయంపై ఇప్పటివరకు అధికారిక సమాచారం వెలువడలేదు. ఇదిలాఉంటే గతేడాది మైక్రోసాఫ్ట్ ప్రపంచవ్యాప్తంగా 9వేల మంది ఉద్యోగులను తొలగించింది.

# నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

- పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇన్వెస్టర్ల ఆందోళన
- ఐటీ షేర్ల అమ్మకాలతో సూచీలపై ఒత్తిడి
- 150 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్, 53 పాయింట్లు దిగజారిన నిఫ్టీ

**ముంబై:** పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు నెలకొనడం, ఐటీ రంగ షేర్లలో అమ్మకాలు పెరగడంతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులకు లోనైన సూచీలు చివరకు ప్రతికూల స్థాయిలో స్థిరపడ్డాయి. సెన్సెక్స్ 150.63 పాయింట్లు కోల్పోయి 73,832.55 వద్ద ముగియగా, నిఫ్టీ 53.35 పాయింట్లు తగ్గి 23,161.60 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.75 వద్ద నమోదైంది. ఉదయం 73,615.99 పాయింట్ల వద్ద ప్రారంభమైన సెన్సెక్స్ మధ్యాహ్నం ఒక దశలో లాభాల్లోకి వెళ్లి 74,394.34 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. అయితే చివర్లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో మళ్లీ నష్టాల్లోకి జారుకుని ముగిసింది. సెన్సెక్స్‌లోని 30 షేర్లలో ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, అదానీ పోర్ట్స్, బజాజ్ ఫైనాన్స్, ఎటర్నల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి.

మరోవైపు మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, సన్ ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు లాభాలను నమోదు చేశాయి. అంతర్జాతీ య మార్కెట్లలో బ్రెంట్ క్రూడ్ చమురు ధర బ్యారెల్‌కు 92 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా, బంగారం ఔన్స్ ధర 4,092 డాలర్ల వద్ద కొనసాగు తోంది.



## తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు

- వారం రోజుల్లో రూ.10 వేల వరకు తగ్గిన బంగారం
- గిరాకీ మందగింపు, డాలర్ బలోపేతం ప్రభావం
- హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం రూ.1.50 లక్షలు

**ముంబై:** దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. అంతర్జాతీయంగా అమెరికా డాలర్ బలపడటం, ముడిచమురు ధరలు పెరగడం, దేశీయంగా కొనుగోళ్లలో మందగమనం కనిపించడం వంటి అంశాలు విలువైన లోహాల ధరలపై ప్రభావం చూపుతున్నాయి. గురువారం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర రూ.1.50 లక్షలుగా నమోదైంది. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1.35 లక్షల వద్ద కొనసాగుతోంది. కిలో వెండి ధర రూ.2.40 లక్షలకు దిగివచ్చింది. ఇటీవల 10 గ్రాముల బంగారం ధర రూ.1.60 లక్షల వరకు చేరుకోగా, కేవలం వారం రోజుల వ్యవధిలోనే రూ.10 వేల మేర తగ్గడం గమనార్హం. ఇరాన్-అమెరికా మధ్య పెరుగుతున్న ఉద్రి క్తతల ప్రభావంతో సమీప భవిష్యత్తులో బంగారం, వెండి ధరల్లో మరింత మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందని బులియన్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



# ఉత్తరాంధ్రలో పెద్ది దూకుడు!

### తొలి వారంలో రామ్‌చరణ్‌కు భారీ వసూళ్లు

మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, జాన్వీ కపూర్ కథానా యికగా నటించిన పెద్ది బాక్సాఫీస్ వద్ద విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిం చిన ఈ మల్టీ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందుతోంది. ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర ప్రాంతంలో 'పెద్ది'కి విశేష స్పందన లభిస్తున్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మాస్ ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ చిత్రం అక్కడి ప్రధాన కేంద్రాల్లో బలమైన వసూళ్లను నమోదు చేస్తోంది. టికెట్ ధరలు అధికంగా ఉన్నప్పటికీ ప్రేక్షకుల ఆదరణ ఏమాత్రం తగ్గకపోవడం విశేషంగా మారింది. తొలి వారం ప్రదర్శన పూర్తయ్యేసరికి ఉత్తరాంధ్రలో ఈ చిత్రం రూ.18 కోట్లకు పైగా షేర్‌ను (జీఎస్టీతో కలిపి) రాబట్టినట్లు సినీ వర్గాల్లో ప్ర చారం జరుగుతోంది. ఈ ప్రాంతంలో నమోదైన అత్యధిక షేర్ వసూళ్లలో ఇది రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే భారీ అంచనాల మధ్య విడుదలైన 'పెద్ది' తెలుగు రాష్ట్రాల్లో మంచి వసూళ్లతో దూసుకెళ్తుండగా, ఉత్తరాంధ్రలో సాధించిన ఈ కలెక్షన్లు చిత్ర విజయానికి మరింత బలం చేకూర్చాయి. 'ఆర్ఆర్ఆర్' తర్వాత రామ్‌చరణ్‌కు మరోసారి ఉత్త రాంధ్ర ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించిందని సినీ వర్గాలు అభిప్రాయ పడుతున్నారు.

# 'ధురంధర్' మేకింగ్ అద్భుతం : పవన్ కల్యాణ్



ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్ ఇటీవల విడుదలై విజయవం తమైన ధురంధర్, బారాముల్లా చిత్రాలపై ప్రశంసలు కురిపించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ రెండు సినిమాల గురించి తన అభిప్రా యాలను వెల్లడించారు. 'ధురంధర్' తొలి భాగం తనకు ఎంతో నచ్చిందని పవన్ తెలిపారు. కథను ఎంతో ధైర్యంగా, ప్రభావవంతంగా ఆవిష్కరించారని పేర్కొన్నారు. ముఖ్యంగా దర్శకుడు కథను తెరపై చూపించిన తీరు, మేకింగ్ శైలి ఆకట్టుకుందని ప్రశంసించారు. అయితే బిజీ షెడ్యూల్ కారణంగా 'ధురంధర్ 2'ను ఇంకా చూడలేకపోయినట్లు చెప్పారు. ''హారర్ సినిమాలు ప్రేక్షకుడిని పూర్తిగా కథలో ముంచెత్తుతాయి. నాకు నిద్ర రాకపోతే కూడా అలాంటి చిత్రాలే చూస్తుంటాను. కశ్మీర్ నేపథ్యంలో రూపొందిన 'బారాముల్లా' నాకు అక్కడ గడిపిన రోజులను గుర్తుచేసింది. 1987 నుంచి 1989 మధ్యకాలంలో పలుమార్లు కశ్మీర్‌కు వెళ్లాను. అప్పట్లో అక్కడి పరిస్థితులను, ప్రజలు ఎదుర్కొన్న కష్టాలను ప్రత్యక్షంగా చూశాను. ముఖ్యంగా కశ్మీరీ పండిట్లు అనుభవించిన బాధలు నన్ను కలిచివేశాయి. ఆ భావోద్వేగాలే 'బారాముల్లా' చిత్రంతో నన్ను మరింత అనుబంధం కలిగించాయి'' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.



## దర్శకుడు సంజీవ్ మేగోటి వాఖ్యలపై
# వరలక్ష్మి కౌంటర్


నటి వరలక్ష్మి శరత్‌కుమార్‌పై దర్శకుడు సంజీవ్ మేగోటి చేసిన ఆరోపణలు ఇటీవల సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఆయన దర్శకత్వంలో రూపొందిన పోలీస్ కంప్లైంట్ ఈ నెల 12న విడుదల కానున్న నేపథ్యంలో, సినిమా ప్రచార కార్యక్రమాల్లో వరలక్ష్మి పాల్గొనలేదని, పారితోషికం తీసుకున్నప్పటికీ ఇంటర్వ్యూలు ఇవ్వలేదని సంజీవ్ ఆరోపించారు.ఈ ఆరోపణలపై తాజాగా స్పందించిన వరలక్ష్మి , తాను చిత్రబృందానికి అవసరమైన ప్రతి సందర్భంలో అందుబాటులో ఉన్నానని స్పష్టం చేశారు. సినిమా సంబంధిత కార్యక్రమాలకు హాజరయ్యానని, తాను చేయాల్సిన బాధ్యతలను నిర్వర్తించానని తెలిపారు. ''ఆ వేడుకలో దర్శకుడు ఏమి మాట్లాడారో నాకు పూర్తిగా తెలియదు. కొన్ని విషయాల్లో నాకు నా స్వంత అభిప్రాయాలు ఉంటాయి. అందుకే ఈ అంశంపై బహిరంగ వాదోపవాదాలకు దిగాలని అనుకోవడం లేదు'' అని ఆమె పేర్కొన్నారు. ఈ వివాదాన్ని మరింత పెంచే ఉద్దేశం తనకు లేదని కూడా స్పష్టం చేశారు. ఇక తాను ఇతరుల మాదిరిగా ఆరోపణలు చేస్తూ తిరగనని, తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతానని ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ నోట్ ద్వారా వెల్లడించారు. దీంతో ఈ వివాదానికి తెరదించే ప్రయత్నం చేసినట్లైంది. కాగా, ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో సంజీవ్ మేగోటి మాట్లాడుతూ, వరలక్ష్మి ప్రమోషన్లకు సహకరించకపోవడం వల్ల సినిమాకు నష్టం జరిగిందని, డబ్బింగ్ సమయంలో కూడా ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీయగా, తాజాగా వరలక్ష్మి స్పందనతో వివాదం మరో మలుపు తిరిగింది.

# 'సింగ్ గీతం'పై చిరంజీవి ప్రశంసలు

### సింగీతం గారే తెలుగు సినిమా భీష్మాచార్యుడు'



మెగాస్టార్ చిరంజీవి దర్శక దిగ్గజం సింగీతం శ్రీనివాసరావుపై ప్రశంసల వర్షం కురిపించారు. 94 ఏళ్ల వయసులో సింగీతం శ్రీనివాసరావు రూపొందించిన ప్రయోగాత్మక చిత్రం సింగ్ గీతం జూన్ 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా చిత్రబృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో చేసిన పోస్టులో చిరంజీవి మాట్లాడుతూ.. సింగీతం శ్రీనివాసరావు తెలుగు సినీ పరిశ్రమకు ఒక ఆస్తి, అపురూపమైన నిధి అని కొనియాడారు. దర్శకుడిగా ఎన్నో విజయవంతమైన చిత్రాలను అందించడమే కాకుండా, పలువురు కళాకారులకు అవకాశాలు కల్పించి వారి జీవితాలకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ''తెలుగు సినిమా పరిశ్రమకు సింగీతం గారు భీష్మాచార్యుడు లాంటి వ్యక్తి. ఆయన దర్శకత్వంలో రూపొందిన 'సింగ్ గీతం' మరో మైలురాయి చిత్రంగా నిలవాలని, ఘన విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అని చిరంజీవి అన్నారు. అలాగే ఈ చిత్రాన్ని నిర్మించిన నాగ్ అశ్విన్ను ప్రత్యేకంగా అభినందించారు. సీనియర్ తరానికి ప్రతినిధిగా సింగీతం, కొత్తతర ఆలోచనలకు ప్రతిరూపంగా నాగ్ అశ్విన్ కలిసి పనిచేయడం సినీ పరిశ్రమకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. చిత్రానికి సంగీతం అందించిన దేవి శ్రీ ప్రసాద్పై కూడా ప్రశంసలు వ్యక్తం చేశారు. కాగా, అయాన్, అహల్య, శాలిని ప్రధాన పాత్రల్లో నటించిన 'సింగ్ గీతం' ఓ వినూత్న కథాంశంతో తెరకెక్కింది. ఒక గ్రామ ప్రజలు ఎదుర్కొనే విచిత్రమైన సమస్య చుట్టూ కథ తిరుగుతుంది. అనూహ్య పరిణామాల వల్ల గ్రామస్థుల సాధారణ మాటలన్నీ పాటలుగా మారిపోవడంతో వారు పడే గందరగోళం, ఆ సమస్యకు పరిష్కారం వెతికే ప్రయత్నాలను వినోదాత్మకంగా చిత్రంలో చూపించారు. ప్రేక్షకుల్లో ఆసక్తి రేకెత్తిస్తున్న ఈ చిత్రం జూన్ 12న విడుదల కానుంది.



# ఆకట్టుకుంటున్న దీవాన

యువ నటులు హర్షిత్, స్నేహ ప్రధాన పాత్రల్లో నటించిన దీవాన ప్రేక్షకుల ముం దుకు రావడానికి సిద్ధమవుతోంది. దర్శ కుడు శ్రీకాంత్ తెరకెక్కించిన ఈ చిత్రం జూన్ 19న విడుదల కానుం ది. సినిమా విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ప్రేమ, భావోద్వేగాలు, యువతను ఆకట్టుకునే అంశాలతో రూపొందిన ఈ ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ట్రైలర్‌లో వినిపించిన ''చచ్చేంత ప్రేమ లేకపోతే అది ప్రేమే కాదు'' మరియు ''ఎంత గొప్ప ప్రేమకథ అయినా వన్‌సైడ్ లవ్‌తోనే మొ దలవుతుంది'' వంటి డైలాగులు యువతకు బాగా కనెక్ట్ అవుతున్నాయి. ప్రేమ లోని భావోద్వేగాలను, యువత మనస్తత్వాన్ని ప్రతిబింబించేలా ఈ సంభాషణలు ఉండటం విశేషం.

# డిసెంబర్‌లోనే 'రాకా' రిలీజ్?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, ప్రముఖ దర్శకుడు అట్లీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం రాకాపై సినీ వర్గాల్లో ఆసక్తికరమైన ప్రచారం సాగుతోంది. అంతర్జాతీయ స్థాయి సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తాజా సినీ వర్గాల సమాచారం ప్రకారం, 'రాకా'ను వచ్చే ఏడాది డిసెంబర్ తొలి వారంలో విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రానప్పటికీ, విడుదల తేదీపై ఇప్పటికే చర్చ మొదలైంది. ఇప్పటి వరకు రిలీజైన సినిమాలతో అల్లు అర్జున్ కెరీర్‌లో డిసెంబర్ నెల ప్రత్యేకంగా నిలిచింది.



# పూజా హెగ్డేకు మళ్లీ నిరాశే!

ఒకప్పుడు టాలీవుడ్‌లో అగ్ర హీరోల సరసన నటిస్తూ స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న పూజా హెగ్డేకు ఇటీవల కాలంలో ఆశించిన విజయాలు దక్కడం లేదు. వరుస పరాజయాల నేపథ్యంలో తెలుగు చిత్రాలకు దూరమైన ఆమె, ప్రస్తుతం బాలీవుడ్ ప్రాజెక్ట్‌లపై దృష్టి సారించారు. ఈ క్రమంలో వరుణ్ ధావన్ హీరోగా తెరకెక్కిన హై జవానీ తో ఇష్క్ హోనా హైపై పూజా హెగ్డే భారీ ఆశలు పెట్టుకున్నారు. ఈ చిత్రం విజయవంతమైతే బాలీవుడ్‌లో తన కెరీర్‌కు కొత్త ఊపు వస్తుందని భావించారు. అయితే, విడుదలైన తర్వాత ఈ సినిమా ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. వీకెండ్‌లో సాధారణ స్థాయి వసూళ్లు నమోదు చేసిన ఈ చిత్రం, ఆ తర్వాత కూడా బాక్సాఫీస్ వద్ద ఆశించిన ప్రదర్శన చేయలేకపోయిందని సమాచారం. దీంతో పూజా హెగ్డేకు ఈ ఫలితం నిరాశ కలిగించినట్లుగా సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కాగా, ఈ చిత్రంలో మరో కథానాయికగా నటించిన మృణాల్ ఠాకూర్కు కూడా బాలీవుడ్‌లో పెద్ద విజయాలు దక్కలేదు. తెలుగులో పలు విజయవంతమైన చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న మృణాల్, హిందీ చిత్రసీమలో మాత్రం ఇప్పటికీ బలమైన స్థానం కోసం ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి సమయంలో 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' ఆశించిన ఫలితం సాధించకపోవడం పూజా హెగ్డే, మృణాల్ ఠాకూర్‌ల కెరీర్‌లకు మరో సవాలుగా మారిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అయితే, ఇద్దరు నటీమణులూ ప్రస్తుతం పలు కొత్త ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉండటంతో రానున్న చిత్రాలపై వారి అభిమానులు ఆశలు పెట్టుకున్నారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. **RNI NO: TELTEL/2023/87657**